# ఆర్గాన్ న్యూస్

VOICE OF DEMOCRACY

తెలుగు దినపత్రిక

సంపుటి :18 సంచిక :21 ఖమ్మం, తెలంగాణ ఆదివారం 25.01.2026 పేజీలు :12, వెల : 2/-

Circulating to : Hyderabad, Khammam, Warangal, Nalgonda, Karimnagar, Adilabad, Medak and Mahabubnagar



WE ARE HIRING

ఆర్గాన్ NEWS

విలేఖరులు కావలెను

జిల్లాస్థాయి రిపోర్టర్లు.. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు కావలెను

2009లో సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో ప్రారంభమై దిగ్విజయంగా నడుస్తూ.. ప్రజాధరణ పొందిన ఆర్గాన్ న్యూస్ ఇప్పుడు వెబ్ ఛానల్ ద్వారా 24 గంటలు నిరంతర వార్తా ప్రసారాలతో ప్రపంచ వ్యాప్తంగా రాబోతుంది.. ఉమ్మడి రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లోని నియోజకవర్గ రిపోర్టర్‌గా పని చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము..

కావలసిన ప్రాంతాలు:
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రజాస్వామ్యపు విలువలు కలిగి ప్రజల గొంతుకగా నిలిచే వార్తలు అందించగలిగే నైపుణ్యం గలవారు మాత్రమే మాతో కలిసి నడవండి..

SEND RESUME : organ.today@gmail.com 9849896178




## అమెరికాపై మంచు తుపాను

8 వేల విమాన సర్వీసులు రద్దు

10



## భారత్-ఇరాన్ బంధం వందల ఏళ్ల నాటిది

- ఖమేనీ ప్రతినిధి

10



## బంగ్లాదేశ్ ఔట్.. స్కాట్లాండ్‌కు ఛాన్స్

11

### సింగరేణిపై దుష్ప్రచారం..

# కట్టుకథలు

సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే..

ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు

ఒకరు కథనం.. మరొకరు లేఖ.. ఇంకొకరు విచారణ

వీరికి ఉన్న సంబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి

సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం

అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం

మీడియా సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి

సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.



హైదరాబాద్, జనవరి 24 : హైదరాబాద్, జనవరి 24: సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్

-మిగతా 2 లో..



## సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే

ఉమ్మడి రాష్ట్రంలో కంటే మించి సింగరేణి గనుల దోపిడీ

మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, జనవరి 24 : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని

-మిగతా 2 లో..

### టెండర్లు రద్దు చేయడమంటే..

## అవినీతి జరిగినట్లే



అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు

సిఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు

ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్, జనవరి 24 : బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం

-మిగతా 2 లో..



### అందరి బాగోతాలను

## బయటపెడతాం

ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు

త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్

ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు

జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు

ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 24 : ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు

-మిగతా 2 లో..

### సొంత చెల్లెలే

## ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి

కెటిఆర్ తీరుపై మండిపడ్డ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జనవరి 24 : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న విమర్శలపై పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగత హననం జరుగుతోందని కెటిఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం

-మిగతా 2 లో..





### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 150 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 177 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 257 (కిలో) |
| స్కిన్ లెస్ | 292 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹68



### మేడారం జాతరకు

## తరలుతున్న జనం

తెలంగాణలో అతి ముఖ్యమైన జాతర

ములుగు, జనవరి 24 : ములుగు జిల్లా మేడారం జాతరకు ప్రజలు తరలి వెళుతున్నారు. గద్దెలను దర్శించుకుని, అమ్మవారికి బంగారం సమర్పించుకోవడం

-మిగతా 2 లో..

## వేధింపులను తప్పుపడితే నోటీసులా


ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తుతూనే ఉంటా

సిట్ పోలీసుల నోటీసులపై మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, జనవరి 24 : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావులను గంటల తరబడి దర్యాప్తు పేరిట వేధించడాన్ని తప్పుబడితే తనకు సిట్ నోటీసులు అందించడంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

-మిగతా 2 లో..





### నాంపల్లి ఫర్నీచర్ షాపులో

## అగ్నిప్రమాదం

తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, జనవరి 24 : హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా

-మిగతా 2 లో..

# సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతప త్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు. విచారణకు పిలిచామని సీపీ సజ్జనార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీశ్‌రావులతో సహా అందరినీ సాక్షిగా పిలిస్తే.. అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లే. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛనివ్వాలి. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది. ప్రజలను దోచుకున్న కేసులన్నీ కేసీఆర్ కుటుంబానికి లొట్టపీసు కేసుల్లాగే కనిపిస్తాయి. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉందని విమర్శించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారు. కేటీఆర్ పెద్ద నిజాయతీపరుడిలా మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజామ్ అరాచకాలను మరువలేదు.. నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్.. నా ఛాలెంజ్‌కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతారు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే.. మధ్యలోనే పారిపోతారు' అని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. 'రోహింగ్యాలు 2014కు ముందే పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. వారికి రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి.. వారికి ఇళ్లు మంజూరు చేసి మద్దతిచ్చారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే.. శాంతిభద్రతలను కాపాడేదెవరని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్రవిమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ స్టువర్ట్ పురం దొంగల బ్యాచా మారిందన్నారు. ఆరనీకుమా ఈకార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దీపం ఆరిపో కుండా చూసుకోవాలని సెటైర్లువేశారు. ఫోన్ ట్యాపింగ్పై కెటిఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యా స్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలాతీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతి పై కెసిఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బిజెపి నేతలపై ఉన్న ఇడి కేసులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందని, అలాంటప్పుడు సినిమావాళ్లఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కెసిఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# సింగరేణిపై దుష్ప్రచారం.. కట్టుకథలు

(మొదటిపేజీ తరువాయి)

విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేడని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

# అందరి బాగోతాలను బయటపెడతాం



(మొదటిపేజీ తరువాయి)

జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివా లయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్ర మాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలి ంచి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధిం చి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేద ని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూ భారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులను తప్పపడితే నోటీసులా

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో ఖండించిన 12 గంటల లోపే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి సిట్ పోలీసులు నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో ఆధారాలతో సహా రిప్లై ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని వార్నింగ్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం నా హక్కు అని వెల్లడించారు. పోలీసుల వార్నింగ్‌లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా వ్యక్తిగత దూషణలు , చిల్లర భాషను వాడనని, అదేవిధంగా వాస్తవాలు దాచనని తెలిపారు. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కూడా ఆపనని వెల్లడించారు.రేవంత్ రెడ్డి ట్యాపింగ్ జరగడం మామూలే అని ఢిల్లీలో చెప్పినట్లుగా కూడా వార్తలున్నాయి. అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? అని ప్రశ్నించారు. సిట్ చీఫ్ సజ్జనార్‌పై ఆంధ్ర ప్రదేశ్ లో నమోదైన కేసుల మీద మరో సిట్ వేయాలి అని డిమాండ్ చేసినట్లుగా నోటీసులో ఉందని , ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ఓటుకు నోటు కేసులో లైవ్ కెమెరాలో నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిన తరువాత, ఆంధ్ర ప్రదేశ్ నాయకుల ఫోన్లు తెలంగాణ ప్రభుత్వం, ఇంటలిజెన్స్ అధికారులు ట్యాప్ చేశారని 2015 జూన్ నెలలో ఆంధ్రలో అనేక పోలీసు స్టేషన్లలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేసులు నమోదయ్యాయని పత్రికల్లో చాలా వార్తలొచ్చాయి. ఆ సమయంలో ఆంధ్రలో కూడా ఒక సిట్ కూడా ఏర్పాటు అయ్యింది. నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం లో అధికారిగా సీపీ సజ్జనార్ పనిచేశారు అన్న అవగాహన తనకుందని అన్నారు. ప్రస్తుత ట్యాపింగ్ వ్యవహారం పై వేసిన రెండో తెలంగాణ సిట్‌కు ఛీఫ్ గా ఉండడం నైతికంగా కరెక్టు కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మరుగున పడిన విషయాలను ప్రజల ముందుకు తీసుకరావాల్సిన కనీస బాధ్యత తనపై ఉందన్నారు. ఈ విషయం మీకు నచ్చకపోతే వివరణ ఇవ్వాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పలు కుంభకోణాల మీద సిట్ వేయాలని డిమాండ్ చేశానని వివరించారు. తాను సజ్జనార్‌తో సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని వెల్లడించారు. గత రెండేళ్లుగా కేటీఆర్, హరీష్ రావు, మరెందరో బీఆర్ఎస్ నాయకులపై రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనలో తీవ్రమైన వ్యక్తిత్వ హననానికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ విషయంలో నిందితులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ట్యాపింగ్‌పై చేసిన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఇంతవరకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. కనీసం తనకు అక్నాలె జడ్మెంటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే నోటీసుల మీద నోటీసులు రావడం, మీడియా లీకులు, జర్నలిస్టుల, సోషల్ మీడియా ఆక్టివిస్టుల విచ్చలవిడి అరెస్టులు దేనికి సంకేతమని నిలదీశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన దర్యాప్తుపై గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ లైవ్ కామెంటరీ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

# టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే

(మొదటిపేజీ తరువాయి)



ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్దమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## నాంపల్లి ఫర్నీచర్ షాపులో

# అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం, చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# మేడారం జాతరకు తరలుతున్న జనం

(మొదటిపేజీ తరువాయి)

ఆనవాయితీ. గిరిజన జాతర అయినప్పటికీ కులమతాలకు అతీతంగా అంతా ఇక్కడి రావడం ఆనవాయితీ. తెలంగాణ జతారలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర ఈనెల 28–31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగార్రాజులకు, అల్ట్రా కల్చర్‌కు భిన్నంగా తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి.

ఆర్గాన్ న్యూస్



# దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

## 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 24 :** దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 24 :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ప్రభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025,



రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# యధాతథంగా టీహబ్ కార్యాలయం

- ప్రభుత్వ కార్యాలయాలను మార్చవద్దన్న సీఎం
- అమెరికా నుంచి సిఎస్‌కు రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్, జనవరి 24 :** టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

# ఉత్తరప్రదేశ్‌లో బాలికపై మతమార్పిడికి ఒత్తిడి

## ఐదుగురు ముస్లిం బాలికలపై కేసు నమోదు

**లక్నో, జనవరి 24 :** ఉత్తరప్రదేశ్‌లోని మోరాదాబాద్ జిల్లా బిలారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు మైనర్ ముస్లిం బాలికలపై కేసు నమోదు అయింది. హిందూ బాలికను బురఖా ధరించమని బలవంతం చేసినట్లు, అలాగే ఆమెను మతం మారాలని ఒత్తిడి చేసినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటన గత డిసెంబర్ 12వ తేదీన చోటు చేసుకున్నప్పటికీ, ఇటీవలే వెలుగులోకి వచ్చింది. బాధితురాలి అన్న దక్ష్ చౌదరి (16) బిలారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఐదుగురు బాలికలు చదువుతున్న పాఠశాలతో పాటు ఒకే ట్యూషన్ క్లాస్‌లో హాజరయ్యేవారు.. దీంతో వారు ఆమెను బురఖా ధరించమని, ఇతర మతం స్వీకరించమని ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. ఈ కేసు ఉత్తరప్రదేశ్ మతమార్పిడి నిరోధక చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 5(1) కింద నమోదు అయింది. ఈ చట్టం ప్రకారం మోసం, బలవంతం, బెదిరింపు, అనుచిత ప్రభావం లేదా ఆకర్షణ ద్వారా జరిగే మతమార్పిడిని నేరంగా పరిగణిస్తుంది. ఇక, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ మత మార్పిడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. వీడియోలో ఇరుకైన వీధిలో హిందూ బాలిక బురఖా ధరించగా, మిగతా బాలికలు ఆమె దుస్తులపై బురఖాను సరిచేస్తూ కనిపిస్తున్నారు. వారు రెస్టారెంట్ వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. తన అన్న చూసేస్తాడేమో అన్న భయంతో బాధితురాలు బురఖా ధరించిందని పోలీసులు తెలిపారు. గ్రామీణ ఎస్పీ కున్వర్ ఆకాశ్ సింగ్ మాట్లాడుతూ.. ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. నిందితుల ఉద్దేశం, ఘటన వెనుక ఉన్న కారణాలను లోతుగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే, ఈ చట్టం ప్రకారం మైనర్లకు సంబంధించిన మతమార్పిడి కేసుల్లో దోషులుగా తేలితే కనీసం ఐదేళ్ల నుంచి 14 ఏళ్ల వరకు కఠిన శిక్ష విధించవచ్చని హెచ్చరించారు. నిందితులందరూ మైనర్లు కావడంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకోలేదని.. ఈ ఘటనపై బలవంతంగా చేశారా అనే అంశంపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.



# నుమాయిష్‌కు రాకండి

## అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన

**హైదరాబాద్, జనవరి 24 :** నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

# మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలు

## మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం

**హైదరాబాద్, జనవరి 24 :** పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ట్యాపింగ్ విషయాన్ని కేటీఆర్ అంగీకరించారు : జూపల్లి



**హైదరాబాద్, జనవరి 24 :** ఫోన్ ట్యాపింగ్ అనేది ఎన్నో ఏళ్లుగా ఉందని.. కానీ, కేసీఆర్ హయాంలో మాత్రమే ఇది వివాదాస్పదమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దేశ భద్రత కోసం చేయాల్సిన ట్యాపింగ్ రాజకీయ స్వలాభం కోసం చేసిన ఘనులు కెసిఆర్ అన్నారు. అందుకే దీనిపై విచారణ జరపాల్సి వచ్చిందన్నారు. మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. నేతలు, వ్యాపారులు మా ట్లాడుకున్నది కూడా దుర్మా ర్గంగా విన్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఫోన్లలో మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలే భయపడేవారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే.. చేసి ఉండొచ్చని స్వయంగా కేటీఆర్ అంగీకరించారు. ఈ కేసులో ఆయన్ను కేవలం సాక్షిగానే విచారణకు పిలిచారు. రాజకీయ కక్ష సాధించాలనుకుంటే.. ఇప్పటికే కేసీఆర్, కేటీఆర్ అరెస్టు అయ్యేవాళ్ళని మంత్రి జూపల్లి అన్నారు.

# సొంత కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాప్

- తండ్రి కెసిఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు
- కెటిఆర్‌పై విరుచుకు పడ్డ మంత్రి వివేక్

**మంచిర్యాల, జనవరి 24 :** సొంత చెల్లె కవిత, బావ హరీశ్ రావు, తండ్రి కేసీఆర్ ఫోన్లను కూడా కేటీఆర్ ట్యాపింగ్ చేయించారని మంత్రి వివేక్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు కోటి 25 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేటీఆర్,కేసీఆర్ రిటైర్డ్ పోలీస్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కుంభకోణాల్లో కోట్ల రూపాయల దండుకొని పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు వివేక్. సుమారు 500 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోల్ బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. టెండర్ పక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావాలనే కేటీఆర్, హరీశ్ రావులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి వివేక్ మండిపడ్డారు.

# నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఫర్నీచర్ స్టాక్

- అందుకే మంటలు ఆర్పడానికి ఇబ్బందులు
- అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్

**హైదరాబాద్, జనవరి24 :** తీవ్ర కలకలం రేపిన నాంపల్లి ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారంమీడియాతో మాట్లాడుతూ.. ఇది చాలా పెద్ద ప్రమాదమని.. మంటలు అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని అన్నారు . ఫైర్ సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ చాలా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లో మొత్తం స్టాక్ స్టోర్ చేశారని ప్రమాద తీవ్రత పెరగడానికి ఇదే కారణమని విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. బేస్మెంట్ 1,2 పార్కింగ్ కోసం ఉపయోగించాలి..కానీ బిల్డింగ్ యాజమాన్యం నిబంధనలను పాటించలేదని అన్నారు. తమతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కూడా సహాయక చర్యలో పాల్గొంటుందని..మరో రెండు గంటలో రేస్క్యూ పూర్తి అయ్యే అవకాశం ఉందని అన్నారు. బస్మెంట్ లోనికి వెళ్ళడానికి మార్గం లేదని.. అదుకే ఆలస్యమైందని అన్నారు. బేస్మెంట్ లోకి వెళ్లేందుకు మార్గం లేకపోయినా డ్రిల్ చేసుకుంటూ బ్రేక్ చేసి వెళ్తున్నామని అన్నారు. రెస్క్యూ ఆపరేషన్ ప్రమాదం గురించి పూర్తి సమాచారం తెలియజేస్తామని అన్నారు విక్రమ్ సింగ్ మాన్. ఇదిలా ఉండగా.. సెల్లార్ లో చిక్కుకున్నవారిని బయటికి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు.

# కేవలం సినీ గ్లామర్‌తో విజయం సాధించలేరు

- రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి
- అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది
- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

**విశాఖపట్టణం, జనవరి 24 :** సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# మేడారంలో స్త్రీశక్తి షాపుల ఏర్పాటు

- నిత్యావసరాలు, ఆహార పదార్థాల స్టాల్స్
- రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులు

**ములుగు, జనవరి 24 :** మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించుటకు ఇందిరా మహిళా శక్తి ద్వారా రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లొకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు. ఇందులో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో 464 యూనిట్స్, మేడారం రాక పోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. మంత్రి శ్రీమతి దనసరి అనసూయ- సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్, ఇప్ప నూనె, కారం, పసుపు, మసాలా యూనిట్స్, రాగి జావ/టిఫిన్, రొట్టెల యూనిట్, మి÷-లలెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్, టీ స్టాల్స్, స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రి విక్రయ స్టాల్స్ తో పాటు బేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్



డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహార, కిరాణా జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్ / కర్రీ అవుట్ లెట్, కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

# బండి, ధర్మపురిలకు కేటీఆర్ లీగల్ నోటీసులు

## పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 24 :** కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

# తల్లిదండ్రులూ.. తస్మాత్ జాగ్రత్త !



**భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళ్లల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు.**

భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంధపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు.

నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి,

ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

25-01-2026

ఎడిటర్

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త!

## కెనడాను హెచ్చరించిన ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 24 :** మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷-డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గోడలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

# డోనాల్డ్ ట్రప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి

## బంగారం ధరలకు అదే కారణమంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జనవరి 24 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటీమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించిపోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

- పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి
- ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు



**న్యూఢిల్లీ, జనవరి 24 :** దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శింనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.



# తెలంగాణ జాగృతి సింహ గర్జన

- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్
- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ

**హైదరాబాద్, జనవరి 24 :** రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.



# యువకుడి ప్రాణం తీసిన ఆన్‌లైన్ బెట్టింగ్

**నిర్మల్ :** ఆన్‌లైన్ బెట్టింగ్, వ్యాపారంలో నష్టాలతో జాదవ్ ప్రేమ్‌కుమార్(39) ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బి)లో చోటుచేసుకుంది. సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ గ్రామీణ మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్ గత పదేళ్లుగా గ్రామంలో ఫర్టిలైజర్ వ్యాపారం చేస్తున్నాడు. అతడి తండ్రి తారాసింగ్ ఏఎస్సైగా పనిచేస్తున్నాడు. ప్రేమ్‌కుమార్ వ్యాపారం చూసుకుంటున్నారు. భార్య అమృత, కుమారుడు రాజా(12), కుమార్తెలు దీపిక(10), రోషిణి(8)లతో సంతోషంగా ఉంటున్న ప్రేమ్‌కుమార్‌ను ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లు ఆగం చేశాయి. కొన్నేళ్లుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన అతడు వ్యాపారంలోనూ నష్టపోయాడు. అన్ని కలిపి రూ. 70 లక్షల వరకు నష్టపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రేమ్‌కుమార్ శుక్రవారం మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు శనివారం వెతకగా సారంగాపూర్ మండలం చించోలి (బి) మైనార్టీ గురుకుల విద్యాలయం సమీపంలో శవమై కనిపించాడు. కుడిచేతి మణికట్టుపై బ్లేడుతో కోసుకోవడంతో తీవ్ర రక్తస్రావమైనట్లు అక్కడి ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. పక్కనే పురుగుల మందు డబ్బా సైతం ఉంది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని నిర్మల్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో హైదరాబాదీలు

- మయన్మార్-థాయి సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులు
- వ్యవహారాన్ని విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అసద్

**హైదరాబాద్, జనవరి 24 :** విదేశాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి, హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు యువకులు థాయ్‌ల్యాండ్-మయన్మార్ సరిహద్దులో చిక్కుకుపోయారు. యువకుల్లో ఒకరు ఉస్మాన్‌నగర్‌కు చెందిన వారు కాగా మరో ఇద్దరు మౌలాలీ, బంజారాహిల్స్‌లకు చెందిన వారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని నమ్మించిన సైబర్ ముఠా.. వీరిని 15 రోజుల క్రితం థాయ్‌లాండ్‌కు రప్పించుకుంది. అక్కడకు వెళ్లిన తర్వాత ఉద్యోగం ఇవ్వకుండా, మయన్మార్ సరిహద్దుల్లోని నిర్బంధ శిబిరాల్లో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదే విషయాన్ని బాధితులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాధితుల్లో ఓ యువకుని తల్లి రెండు రోజుల క్రితం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తన కుమారుడిని రక్షించాలని వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీ.. విషయాన్ని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 16 మంది ఇలాగే సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయి అక్కడే చిక్కుకున్నారని, వారందరనీ సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

## రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు

**హైదరాబాద్, జనవరి 24 :** నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

ప్రాంతీయం

# గన్ని బ్యాగుల స్టాక్‌ను పటిష్టంగా భద్రపర్చాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు
- గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్,ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరీ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం కలెక్టరేట్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడు-స్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడా లంటే చదువు చాలా కీలకమ ని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పరిటాల రవికి ఘన నివాళి

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్:** ఖమ్మం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా అడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి పరిటాల రవీంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలు చంద్రబాబు తో కలిసి పనిచేసిన ముఖ్యులు లో ఒకరని వారు చేసిన సేవలను గురించి కొనియాడారు . వీరితో పాటు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు , మేకల సత్యవతి , ఎస్వీ రమణ , చల్లగుండ్ల రమేష్ , కొలికొండ మురళి , కొల్లుపూర్ణ ధామాల శివ , మద్దినేని శ్రీనివాస్ , చౌడవరపు శ్రీనివాస్ రావు , చిర్రా వెంకన్న తదితరులు ఉన్నారు.




## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుంది

**జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ**

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జనవరి 24 :** జనసేన పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందనీ ఆ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ తెలిపారు . బైపాస్ రోడ్డు లోని కృష్ణా ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడి యా సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేసారు. జంపు- జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను ఎన్నుకోవాల ని పిలుపునిచ్చారు. ఒక పార్టీలో గెలిచి పదేళ్లు పదవులు అనుభవించి మళ్లీ మరో పార్టీలో చేరుతూ వాళ్లే కోట్లు పోసి టికెట్లు కొనుక్కుంటున్నారనీ విమర్శించారు. జరగబోయే కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బండారు రామకృష్ణ బానోత్ దేవేందర్ ఉత్తమ్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు, కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పోలీస్ సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ట్రస్టుకు ఆయుష్మాన్ భారత్ పురస్కారం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో మెరుగైన డయాలసిస్ సేవలు అందిస్తున్నందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టుకు కేంద్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందజేసింది. 'ఆయుష్మాన్ భారత్'లో అంతర్భాగమైన 'నేషనల్ హెల్త్ అథారిటీ'.. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టుకు 'ఇన్నోవేషన్' అవార్డును అందజేసింది. తెలంగాణలో ఇప్పటికే వంద డయాలసిస్ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. వాటిని ట్రస్టు పర్యవేక్షిస్తోంది. 'హబ్ స్పోక్' మోడల్‌లో దేశంలోనే ఉత్తమ సేవలు రాష్ట్రంలో అందుతున్నట్లు కేంద్రం గుర్తించింది. ఈ మేరకు పురస్కారాన్ని ఇటీవల ఒడిశాలోని భువనేశ్వర్‌లో.. తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారికి అందజేసింది.

## నేటి నుంచి ఐద్వా జాతీయ మహాసభలు

**హైదరాబాద్:** అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో ఈ నెల 25 నుంచి 28 తేదీ వరకు నిర్వహించనున్నారు. నాలుగురోజుల పాటు ఈ మహాసభలు జరుగుతాయి. నేటి ఉదయం 9 గంటలకు ప్రతినిధులతో ప్రారంభ సమావేశం. అనంతరం రామన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా స్వాగత ఉపన్యాసం చేస్తారు. రచయి-త్రి, ప్రముఖ నటి ఎం.రోహిణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మాజీ ఎంపీ బృందా కారాట్, ఐద్వా ప్రధానకార్యదర్శి మరియం ధవాలే ముఖ్య ప్రసంగం చేస్తారని ఐద్వా వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి బస్ భవన్ పక్క మైదానం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం సభ, ప్రతినిధుల సభ నిర్వహిస్తారు. మరుసటిరోజు ప్రతినిధుల సమావేశాలు కొనసాగుతాయి. 28న చివరిరోజు మధ్యాహ్నం ఈ మహాసభలు ముగుస్తాయి.



## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్

**మంత్రి పొంగులేటి నాయకత్వంలో వేగంగా ముందుకుసాగుతున్న నియోజకవర్గం**

**ఖమ్మం టూ టౌన్, ఆర్గాన్ న్యూస్ , జనవరి 24:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తోందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తూ, పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తున్నాయని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే మద్దతును కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల్లోనూ అదే ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేతన్న రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఖమ్మం టూ టౌన్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల క్యాంప్ ఆఫీస్ నందు చేనేత కార్మికులకు రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణా పద్మశాలి సంగం అధ్యక్షులు మరియు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ 1.4.2017 నుండి 31.3.2024 వరకు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు చేనేత కార్మికులను వడ్డీ వ్యాపారులు మరియు మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి నుండి విముక్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు . పాత అప్పులు తీరడం ద్వారా బ్యాంకుల నుండి తిరిగి కొత్త 'వర్కింగ్ క్యాపిటల్' పొందే అవకాశం కల్పించిందన్నారు . జిల్లాలో లబ్ధిదారుల వివరాలు హనుమకొండ జిల్లాలో మొదటి విడతగా నిధుల జమ ప్రక్రియ పూర్తయింది . 6500 మందికి విడుదలైన మొత్తం రూ 49.90 కోట్లు ను జిల్లాలోని 1 ప్రధాన బ్యాంకుకు ఈ నిధులను బదిలీ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది . ఈ రుణమాఫీ చేనేత కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని , తిరిగి ఆత్మవిశ్వాసంతో వృత్తిని కొనసాగిస్తామని తెలుపుతూ పద్మశాలి అందరూ తరపున తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హనుమంతరావు కార్పొరేటర్ తోట వీరభద్రం పెండెం జనార్ధన్ కుసుమ హనుమంతరావు పులిపాటి సంపత్ చందా వీరభద్రం గూడూరు శ్రీనివాస్ కాముని రమేష్ సంగిశెట్టి సత్యనారాయణ పెంటె వెంకటేశ్వర్లు బండారు శ్రీనివాస్ సాదు రమేష్ రెడ్డి ప్రసన్న కృష్ణ నాళ్ళశీ సతీష్ మాసన శివ పాల్గొన్నారు..



## ఏదులాపురం మున్సిపల్ పోరు

**కాంగ్రెస్‌లోకి వలసల జోరు.. 4వ వార్డులో గులాబీకి షాక్**

**ఏదులాపురం/ఖమ్మం, ఆర్గాన్ న్యూస్ :** ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

## ఆర్టీసీ బడ్జెట్ ప్రతిపాదనలు రూ.9,315 కోట్లు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేయడంతో పాటు సేవల్ని ఆధునికీకరించడమే లక్ష్యంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) రూ.9,315.07 కోట్లతో బడ్జెట్ అంచనాల్ని రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది. బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో ప్రభుత్వం చర్చించి ఈ ప్రతిపాదనలు, నిధుల మొత్తంపై తుది నిర్ణయం తీసుకోనుంది. 2025-26 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.7,290.54 కోట్లు కేటాయించింది. అంటే రానున్న ఆర్థిక సంవత్సరం ప్రతిపాదనల మొత్తం గతేడాది కేటాయించిన దాని కంటే రూ.2,024.53 కోట్లు అధికం. 'మహాలక్ష్మి' పథకం కింద బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవుతున్న ఖర్చులు, విద్యార్థులు, ఇతర వర్గాలకు అందిస్తున్న బస్ పాస్ రాయితీలకు రూ.7,776.08 కోట్లు, 666 కొత్త బస్సుల కొనుగోలుకు రూ.241.37 కోట్లు ఇవ్వాలని ఆర్టీసీ కోరింది. రుణాల చెల్లింపులకు రూ.855.01 కోట్లు, కొత్తగా బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణానికి రూ.406.27 కోట్లు ఇవ్వాలంది.

ప్రాంతీయం



## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్లు,శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**కల్లూరు,ఆర్గాన్ న్యూస్,జనవరి 24:** మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలంబనా ఫౌండేషన్,ఆశ్రయ ఫౌండేషన్ మరియు స్ఫూర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి ఫౌండేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉయ్యూరీ శ్రీవ్యాల్ చొరవతో ఫౌండేషన్ సభ్యుడు వరకా రామారావు సహకారంతో దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే పేద బాలికల కోసం 25 సైకిళ్లు విలువ రూ. 1,65,450 మరియు పునర్వినియోగ శానిటరీ ప్యాడ్స్ విలువ రూ. 1,50,000 మొత్తం రూ. 3,15,450 విలువైన సామగ్రిని పాఠశాలకు వితరణ చేశారు. అలాగే 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన టాప్--5 విద్యార్థినులకు ఇంటర్‌లో డే స్కాలర్‌గా చదువుకునేందుకు అవసరమైన ఫీజును భరిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరు ఏసీపి వసుంధర యాదవ్ మాట్లాడుతూ విద్యే దేశ భవిష్యత్తును మార్చే శక్తి అని, బాలికలు కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. పద్మ దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబు రావు,జల్ది రామకృష్ణ, వేము దినకర్,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,గంపల శ్రీను,మర్రేల వెంకటేశ్వరావు,ముజీమ్ పాల్గొన్నారు.



## కాఫీ షాప్ వేదికగా ప్రజలతో మమేకమైన సత్తుపల్లి ఎమ్మెల్యే

### టీ స్టాల్ వద్దే ప్రజా సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే

**కల్లూరు, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** పట్టణంలోని మెయిన్ రోడ్ విజయ్ రావు కాఫీ షాప్‌లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరు పట్టణ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, మహిళలు,యువత,కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా మెలిగారు. సాధారణ వ్యక్తుల్లా కాఫీ షాప్‌లో అందరితో సరదాగా మాట్లాడుతూ టీ తాగడం ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన కల్లూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి అందించాలంటూ ప్రజలను కోరారు. మేము మీ ఇంటి బిడ్డలమని,నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసి సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీలను అభివృద్ధి చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా కాఫీ షాప్‌లో స్వయంగా టీ కలిపిన దయానంద్ అందరితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,పసుమర్తి చంద్రరావు, ఎస్సై హరిత,శివ నాయక్,కాటేపల్లి కిరణ్,యాస శ్రీకాంత్,తోట సుబ్బారావు,దామాల సురేష్,దయాకర్, రేపాకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటంతో గణతంత్ర దినోత్సవ వేడుకలతో జరపాలి

### ఏజెన్సీ దళితుల సేవా సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కోయల నర్సింహారావు

**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జనవరి 24 :** భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల విమోచకుడు భారత గణతంత్రానికి పునాది వేసిన మహానాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి గ్రామంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యంగా నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేసి జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తూ ఏటూరునాగారం మండల డిప్యూటీ తాసిల్దార్ కి దళిత ఉద్యమ నాయకులు వినతిపత్రం అందజేశారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏ డి ఎస్ ఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కోయల నర్సింహారావు ఏం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు ఎంపెల్లి శంకార్ తదితర నాయకులు గ్రామస్థాయి కార్యకర్తలతో కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని అధికారికంగా వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో ముఖ్యంగా గణతంత్ర దినోత్సవం అనేది కేవలం జెండా ఎగరేసే కార్యక్రమం మాత్రమే కాకుండా భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు గుర్తు చేసే పవిత్ర సందర్భమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేకపోతే ఈ దేశంలో ఓటు హక్కు విద్యా హక్కు ఉద్యోగ అవకాశాలు చట్టపరమైన రక్షణలు బహుజనులకు దక్కేవి కావని తెలిపారు. అలాంటి మహానాయకుడి చిత్ర పటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టకపోవడం అనేది రాజ్యాంగ ఆత్మకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.

### గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అమలు చేయాలి

ఈ డిమాండ్‌ను కేవలం ఒక మండలానికి లేదా జిల్లాకే పరిమితం చేయకుండా రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని వారు కోరారు. పాఠశాలలు మండల కార్యాలయాలు జిల్లా కలెక్టరేట్లు పోలీస్ స్టేషన్లు గ్రామపంచాయతీలు అన్నింటిలోనూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటం ముందు జెండా ఆవిష్కరణ జరగాలని ఏ డి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోయల నర్సింహారావు స్పష్టం చేశారు. మండల డిప్యూటీ తాసిల్దార్ ఈ అంశాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# క్రిషివాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**దమ్మపేట, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** దమ్మపేట మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీ లో క్రి షి వాస్ యాప్ గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిషి వాస్ యాప్ సాటిలైట్ మరియు ఏఈ ను ఉపయోగించి రోజువారీగా ప్రతి చెట్టు స్థాయిలో నిజ సమయ సమాచారం అందిస్తూ రైతులకు సకాలంలో చర్యలు తీసుకోవడానికి మేలు చేస్తుంది అని తెలియపరిచినారు. రోజువారీగా నిజ సమయ సమాచారం, ముందస్తు సమస్య హెచ్చరికలు, సమస్య చోటికి పోవటం, సమస్యను గుర్తించటం, వాతావరణ హెచ్చరికలు, నేల ఆకు తేమ సమాచారం, సకాలంలో చర్యలు తీసుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటం. దేశంలోనే మొట్టమొదటిసారిగా వ్యవసాయానికి అనుగుణంగా దమ్మపేట మండలాన్ని సెలెక్ట్ చేయడం జరిగింది. దమ్మపేట మండలంలో ఉన్న వ్యవసాయదారులందరూ, ఈ యొక్క క్రిషివాస్ యాప్ ను వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా ముందుగా వచ్చే రోగాలను గుర్తించి, మందులను సూచించడం ద్వారా సులువుగా పంట పొలాలను కాపాడుకొని అధిక దిగుబడి పొందవచ్చు అని, ఇంట్లో ఉండే మన పంట పొలాల్లో ఏం జరుగుతుందనేది, రోజు మానిటరింగ్ చేయవచ్చని మాట్లాడారు. ఈ క్రిషి వాస్ ను ప్రజలందరూ సద్వినిగం చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి వాస్ చైర్మన్ శ్రీకాంత్, కృషి వాస్ టీం మల్కారం సర్పంచ్, రాచురు పల్లి సర్పంచ్ ధనలక్ష్మి, అగ్రికల్చర్ ఆఫీసర్, సెక్రటరీ రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. కొత్తగంగారం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన సుంకిపాక శివకుమార్ గారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు . ప్రభుత్వం నుంచి మంజూరయ్యే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంజా రమేష్ ని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. పాత గంగారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మిడియం



ముత్యాలు గారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. తాళ్లపాయి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు అందించి రైతులకు అండగా నిలిచారు అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబా రక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్

**అశ్వారావుపేట, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** వ్యవసాయ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట 1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అదే బ్యాచ్‌కు చెందిన డా. జె. హేమంత్ కుమార్ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, కళాశాలతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ బ్యాచ్ టాపర్ అయిన వి.వి. వెంకట రమణ , ప్రస్తుతం కెనడా దేశంలోని సస్కాచువాన్ ప్రావిన్స్‌లో లైవ్‌స్టాక్ విభాగం హెడ్‌గా పనిచేస్తున్నారు. తన జీవిత అనుభవాలు మరియు కెనడాలోని వ్యవసాయ రంగంపై సమాచారం పంచుకొని ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న బి. వీరయ్య మరియు రంధీర్ రెడ్డి తమ ఉద్యోగ జీవన ప్రయాణం, వ్యవసాయ శాఖలో పనిచేసిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అదే బ్యాచ్‌కు చెందిన వ్యాపారవేత్త మల్లికార్జున కళాశాల నుంచి వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ‘ఏజిస్’ సంస్థను స్థాపించిన తన ప్రయాణాన్ని వివరించి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న నాగేశ్వర్ రెడ్డి గ కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌లో అసోసియేట్ డీన్ కూడా పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కెరీర్ ప్రణాళికలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపులో పూర్వ విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ కుసుమ హరినాధుల 75వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం

**తిరుమలాయపాలెం ఆర్గాన్ న్యూస్:** జనవరి 24 : స్థానిక మండల కేంద్రంలో వెలిసినటువంటి శ్రీ కుసుమ హరినాధుల 75వ వార్షికోత్సవ లీలా కళ్యాణ మహోత్సవ ఆహ్వానం. శ్రీ కుసుమ హరినాధ బాబా 75 వార్షికోత్సవం సందర్భంగా భక్తుల సమక్షంలో ఘనంగా హరినాథ్ బాబా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుంది. తిరుమలాయపాలెం మండలంలో వెలిచి ఉన్నటువంటి కుసుమ హరినాథ్ బాబా మందిరం వేదికగా నేడు ఆదివారం ఉదయం 11:30 గంటలకు కుసుమ హరినాధుల లీలా కళ్యాణ మహోత్సవం జరిపించుటకు నిర్ణయించినది. ఈ కార్యక్రమానికి ప్రధాన అర్చకులుగా శ్రీ బుర్ర సుందరాచార్యులు సేవలందిస్తూ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ కుసుమ హరినాధుల కృపకు పాత్రులు అవ్వాలనికోరుచున్నారు. భౌతిక జీవనానికి అతీతంగా ఆధ్యాత్మిక మార్గాన్ని ప్రజలకు చూపించిన మహానుభావుల్లో శ్రీ కుసుమ హరినాధులు ప్రత్యేక స్థానాన్ని. సాధన జీవితం గడుపుతూ అసాధారణ ఆధ్యాత్మిక శక్తితో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన మహాత్ముడు కుసుమహరి నాదులు.

## కల్లూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**కల్లూరు, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** కల్లూరు మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటనలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ సుమారు రూ. 4 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,7,8,9, 11,13,15 వార్డుల్లో పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పడమర లోకవరం, పుల్లయ్య బంజర రోడ్,బొడ్రాయి బజార్, కప్పలబంధం రోడ్ బాలాజీ స్కూల్ ఎదురుగా, కప్పలబంధం గ్రామం మెయిన్ రోడ్,ఎస్సీ కాలనీ, హనుమ తండా,కిష్టయ్య బంజార్, ఖాన్ ఖాన్ పేట రావిచెట్టు బంజర్, తిరువూరు రోడ్ మీ సేవా రోడ్‌లలో నూతన సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చంద్రరావు,ఆళ్ళకుంట నరసింహారావు, బంకా బాబు,తోట సుబ్బారావు,బైర్ల కాంతారావు, గోపిరెడ్డి, అనివి రెడ్డి,ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎస్సై హరిత,కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రయోగశాల పరికరాల కొరత కరువాయే..!

### రోగులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్

**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జనవరి 25 :** ఏజెన్సీ జిల్లా అని చెప్పుకుంటున్న ములుగు జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంబంధించిన శాఖల పరంగా ఉండబడిన ప్రభుత్వ దావఖానలో రోగులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన ప్రయోగశాల పరికరాలు ల్యాబ్ కు సంబందించిన పరికరాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ల్యాబ్ సదు-పాయాలు సరిగా లేకపోవడం కారణంగా రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను ఆసుపత్రికి బయట ఉండబడిన ప్రైవేటు లేబులకు రోగులను పంపిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల పేద రోగులకు పై అధిక ఆర్థిక భారం పడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న కొద్దిపాటి పరీక్షలకు కూడా ఫలితాలు రావడానికి రెండు మూడు రోజులు పైగా సమయం పడుతుందని రోగులు ఆవేదనాతో తెలియచేస్తున్నారు. ఇటువంటి ఆలస్యం అనేకసార్లు జరగడం వలన రోగులు చాలా రకాలుగా ఆరోగ్య పరిస్థితులలో చికిత్సకు ప్రమాదకరంగా జరుగుతుందని రోగులు ఆరోపిస్తున్నారు. ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణమే అవసరమైన ప్రయోగశాలకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షల సదు-పాయాలను మెరుగుపరచాలని రోగులు అధికారులను




కోరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండబడినప్పుడు ములుగు ప్రాంతానికి సంబంధించిన ములుగు నియోజకవర్గానికి సంబంధించిన పేదవర్గాల ఆదివాసి వర్గాల ప్రజలకు వైద్యం దూరమవుతుందనే ఆలోచనతోనే నూతన ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా వంద పడకల తోటే అన్ని రకాల వైద్యం అందించడానికి మారుముల ఏజెన్సీ ఆదివాసి పేద వర్గాల ప్రజలకు అందుబాటులో ములుగుకు దగ్గర ఉంటదని ప్రజలు ఆశిస్తే సంబంధించిన ల్యాబ్ లకు సంబంధించినవి గాని వైద్య పరీక్షలకు గాని బయటికి పంపడం ఎంతవరకు కరెక్ట్ అని రోగులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఆరోగ్యశాఖ మంత్రి ములుగు ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలనీ ములుగు జిల్లా పేద ప్రజలు కోరుతున్నారు.

## ‘పేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించండి’

**హైదరాబాద్:** ‘రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పేద తల్లిదండ్రులు తమ పిల్లల్ని టీచర్లు, హెచ్ఎంలు, అధికారులపై నమ్మకంతోనే ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా నాణ్యమైన విద్య అందించాలి’ అని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉపాధ్యాయులను, అధికారులను కోరారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్)పై టీశాట్ ఛానల్‌లో ఆమె మాట్లాడారు. ఎఫ్ఎల్ఎస్‌లో భాగంగా వచ్చే మార్చిలో జరిగే పరీక్ష.. మన మూడేళ్ల విద్యా కృషికి ప్రతిబింబమన్నారు. ఏటా రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం తగ్గుతోందన్నారు. ఎందుకు తల్లిదండ్రుల విశ్వాసం పొందలేకపోతున్నామో ఆలోచించాలని కోరారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి 14 మంది పిల్లలకు ఒక టీచర్ ఉన్నారని, ఉత్తమ విద్య అందించే అవకాశం ఉందన్నారు.

### ‘ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలి’

**హైదరాబాద్:** నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని స్థానిక ఎమ్మెల్యేలకు వివరించి, పూర్తి కాని చోట పనులను వేగంగా చేపట్టడానికి వారి సహకారం తీసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా హౌసింగ్ పీడీలు, ఇంజినీర్లతో ఎండీ సమావేశం నిర్వహించారు. “ప్రస్తుతం జరుగుతున్న పురోగతి పనులను చూస్తే మార్చి నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తవుతాయి. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో మంజూరైన అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా చూడాలి. ఇళ్ల నిర్మాణంలో కీలక నిర్ణయాలపై కలెక్టర్లకు అధికారం ఇచ్చాం. ఆన్‌లైన్‌లో ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడైనా ఇందిరమ్మ ఇళ్ల పథకంపై అవినీతి ఆరోపణలు వస్తే కఠినంగా వ్యవహరించాలి. పట్టణప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్న రెండు పడకల గదుల ఇళ్లను పూర్తి చేయాలి. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పన పనులను సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేయాలి” అని ఎండీ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ చైతన్య కుమార్, కార్పొరేషన్ కన్సల్టెంట్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయం

# కరీంనగర్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

## పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా 'అరైవ్-అలైవ్' బైక్ ర్యాలీ

**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. "అరైవ్ - అలైవ్" నినాదంతో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ చేపట్టారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం బైక్ నడుపగా, కలెక్టర్ పమేలా సత్పతి వెనుక సీట్లో కూర్చొని నగరం అంతటా ర్యాలీలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. హెల్మెట్ వినియోగం, స్పీడ్ లిమిట్స్ పాటించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే






ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా మీదుగా సాగి మంకమ్మతోట పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ వరకు కొనసాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం, కోర్ట్, గాంధీ చౌక్, నాఖా చౌరస్తా కమాన్, బస్టాండ్ మార్గంలో ప్రయాణించి తిరిగి పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ర్యాలీ మొత్తం మార్గంలో ట్రాఫిక్ పోలీసులు ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ప్రమాదాలు తగ్గాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీపీ గౌష్ ఆలం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న విలేకరులే హెల్మెట్లు ధరించకపోవడం గమనార్హమని చురకలు అంటించారు. అనంతరం విలేకరులు, హోంగార్డులు, సామాజికవేత్తలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.



## జర్నలిజానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు చంద్ర

### కొత్వాల శ్రీనివాసరావు

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** జర్నలిస్టుగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ, జర్నలిజం రంగానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు చంద్ర నరసింహారావు అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ జర్నలిస్ట్ కాలానికి చెందిన చంద్ర నరసింహారావు గత 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేసి, అందరి మన్ననలు పొందిన సందర్భంగా పాల్వంచ పౌరసమాజం ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల బొకే, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ ప్రజలతో నిత్యం మమేకమై వుంటూ జర్నలిస్టుగానే కాకుండా ప్రజాసేవలో వుండే మంచి నాయకుడు చంద్ర నరసింహారావు అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధుసూధనరావుతదితరులు పాల్గొన్నారు.



## అవినీతి చేయలేదంటే హనుమాన్ పాదాల వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమా?

### - డాక్టర్ రాజన్న సవాల్

**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని నిరూపించేందుకు తడి బట్టలతో హనుమాన్ గుడి వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని 42వ డివిజన్ కాంగ్రెస్ నేత డాక్టర్ రాజన్న తెలిపారు. మేయర్‌గా అవినీతికి పాల్పడలేదని మాజీ మేయర్ సునీల్ రావు కూడా ఇదే విధంగా దేవుని పాదాల వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమా? అంటూ ఆయన బహిరంగ సవాల్ విసిరారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజన్న మాట్లాడుతూ, మాజీ మేయర్ సునీల్ రావు తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ అసభ్యకరంగా, అభ్యంతరకరంగా మాట్లాడటం తగదన్నారు. తాను రాజకీయంగా ఎదగలేదని, కష్టార్జితంతో ఉద్యోగం చేసి ఎదిగానని చెప్పారు. ప్రజాసేవ లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, అవినీతికి పాల్పడి ఉంటే ఎప్పుడో జైలుకు వెళ్లేవాడినని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆధారాలు లేకుండా మాట్లాడటం అనుచితమన్నారు. సునీల్ రావు గత రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, పార్టీలు మారుతూ స్వలాభ రాజకీయాలు చేశారని విమర్శించారు. ఇప్పుడు చేస్తున్న ఆరోపణలపై వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. తనపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు ఫలించవని, అవసరమైతే ఆర్టీఐ ద్వారా ఆధారాలతో నిజాలు బయటపెడతానని తెలిపారు. తన వద్ద అవినీతి సంబంధిత పక్కా ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు అవన్నీ ప్రజల ముందుకు తీసుకువస్తానని చెప్పారు. చివరికి మంచితనమే గెలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లయాక్, మహమ్మద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.55 లక్షలతో విద్యుద్దీకరణ పనులకు శ్రీకారం



**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో చేపలవాడ నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం మీదుగా ఈనాడు చౌరస్తా వరకు చేపట్టనున్న విద్యుద్దీకరణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం శ్రీకారం చుట్టారు. చేపలకాలనీ వద్ద ఈ పనులను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొత్తం 47 విద్యుత్ స్తంభాలతో ప్రతిపాదిత మార్గాన్ని విద్యుద్దీకరించేందుకు ప్రభుత్వం రూ. 5.55 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, అలాగే గురుకుల ప్రతిభా కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు సాయంత్రం వేళల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాబాట కార్యక్రమం కింద విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో విస్తృతంగా విద్యుద్దీకరణ పనులు చేపడుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ రాజు, అల్గునూరు ఏఈ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, అల్గునూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, టి. అరవింద్, ఐతం మహేష్, మామిడి అనిల్ కుమార్, అట్ల అనిల్ కుమార్, ఎల్లారెడ్డి, చిందం కిష్టయ్య, కంబాల లింగయ్య, పురంశెట్టి అనోహర్, కాతా కొమురయ్య, మ్ముంజ శ్రీకాంత్, ముంజ రాములు, కొమ్మ శ్రీనివాస్, మహేష్ యాదవ్, రవీందర్, సిల్లా రాములు, కుమార్, వినోద్, జంపయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### మధిర సీఐ మధుబాబు

**బోనకల్ ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వేగం కన్నా మన ప్రాణం చాలా విలువైనదని మధిర సీఐ మధుబాబు, బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న పేర్కొన్నారు. శనివారం జిల్లా సిపి సునీల్ ఆదేశాల మేరకు ఎరవ్ ఎలై కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య, మండల వైద్యాధికారిణి స్రవంతి తో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులకు ఇప్పటినుండే రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**బోనకల్ ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జానకిపురం గ్రామం లో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన ఆళ్ల హనుమంతరావు (67) అనే వ్యక్తి ఉదయం 8 గంటల సమయంలో జానకిపురంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వైరా వైపు నుండి బోనకల్ వైపు వస్తున్న ఏపీ 16 టి సి 2977 అను నెంబర్ గల లారీ వేగంగా ఢీకొనడంతో హనుమంతరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు. మృతుడి భార్య గతంలోనే మరణించింది మృతుడి కుమార్తె జ్యోతి ఫిర్యాదుతో బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

## తిమ్మాపూర్ పీహెచ్‌సీ పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియాతో కలిసి శనివారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్‌తో పాటు పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్‌ను పరిశీలించి, రోజువారీ ఉష్ణోగ్రత రికార్డుల నమోదు సక్రమంగా ఉందా లేదా అనేది పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషెంట్ వార్డును పరిశీలించి, అక్కడ చికిత్స పొందుతున్న గర్భవతి మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎంసీపీ కార్డును పరిశీలించి వైద్య సలహాలు అందించారు. అలాగే చికిత్స కోసం వచ్చిన అవుట్ పేషంట్లను పలకరిస్తూ, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భవతుల చెకప్‌లను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలని, 13 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన వారందరికీ 100 శాతం రీస్క్రీనింగ్ పూర్తి చేసి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ప్రసూతి గది పరిశుభ్రతను ప్రత్యేకంగా పరిశీలించి, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలల భద్రతకు ప్రహరీ గోడలు కీలకం

### మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** ప్రభుత్వ పాఠశాలల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్, రేగులపల్లి, గుండారం, గూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాఠశాలలకు ప్రహరీ గోడలు రక్షణ కవచాల్లా పనిచేస్తాయని తెలిపారు. ప్రహరీ గోడల నిర్మాణంతో విద్యార్థుల భద్రత పెరగడంతో పాటు, వారు అనవసరంగా బయటకు వెళ్లకుండా పాఠశాల పరిధిలోనే ఉండగలుగుతారని అన్నారు. కుక్కల బెడద తగ్గడంతో పాటు, బయటి వ్యక్తులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించకుండా నియంత్రించవచ్చని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో విద్య కొనసాగేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.



### ఎల్లమ్మ గుడిలో నూతన బోరు ప్రారంభం

బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామం ఎల్లమ్మ గుడి ఆవరణలో నూతనంగా వేసిన బోరును ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు, గుడి ప్రాంగణంలో చెట్లు, పూల మొక్కల పెంపకానికి ఈ బోరు ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. బెజ్జంకి క్రాస్ రోడ్, పోతారం, గూడెం గ్రామాల్లో మహిళా సంఘాల (వీవో) భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే ఈ నిర్మాణాలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు.



### సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

బెజ్జంకి మండలం రేగులపల్లి, గూడెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతారం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు జరిపించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. రెండో విడత ఇళ్ల మంజూరుకు ముందే నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి ఖరారు

- పార్టీ నాయకుల సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం
- గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలి
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జనవరి 24:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూరు) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి పేరును ఖరారు చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో అల్గునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సమ్మతితో గోపు మల్లారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సముద్రంలాంటిదని, నాయకులు--కార్యకర్తల మధ్య అభిప్రాయ భేదాలు సహజమని, ఎన్నికల వేళ వాటిని పక్కనపెట్టి పార్టీ ఖరారు చేసిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఇప్పటివరకు అల్గునూరు గ్రామానికి వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 3 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. 8వ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. గోపు మల్లారెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా నిలుస్తారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, 8వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి తదితరులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూరు)కు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ మెహరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఎండీ అశ్రఫ్ అలీ, ఎండీ నవీద్, ఇమ్మజ్ అహ్మద్‌లకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఓటరుడా మేలుకో..
# ఓటు విలువ తెలుసుకో!

## (జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా)

### బ్యాలెట్ బుల్లెట్ కంటే బలమైంది : అబ్రహం లింకన్


**భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. .ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది.ఎన్నికల సంఘాన్ని జనవరి 25 న మొదటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థాపించారు. ఎన్నికల కమిషన్ ఏర్పడి 76 సంవత్సరాలైన సందర్బంగా ఎన్నికల కమిషన్ 2026 జనవరి 25న దేశంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తుంది. దీని ఉద్దేశం ఓటర్లు తమ హక్కులు బాధ్యతలు 'ఓటు హక్కు' ఓటు విలువ 'ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యంకలిగిస్తారు. ఓటర్లతో సదస్సులు కళాశాల విద్యార్థులు యువజన సంఘాల చేత ర్యాలీలు వక్తృత్వ పోటీలు సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో ఇప్పటి వరకు 17 లోకసభ ఎన్నికలు రాష్ట్రపతి ఉ పరాష్ట్రపతి కార్యాలయానికి ఒక్కొక్కదానికి 16 ఎన్నికలు 399 శాసన సభ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిర్వహించింది.**

#### జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 థీమ్

బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ(సర్) అనే నినాదంతో అన్ని రాష్ట్రాలలో ఓటర్ల పక్షాళన మొదలుపెట్టి ఎన్నికల కమిషన్ తన పని చేసుకుంటూ వెళుతుంది. యువకులు స్వచ్ఛందంగా మరియు బాధ్యతాయుతంగా ఓటు వేయాలి "అనే నినాదంతో ఈ ఏడాది 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. భారత్ రాజ్యాంగం 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించబడింది. కుల 'మత ' లింగ ప్రాంత 'ధనిక' పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రపంచ రాజకియ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అన్న బరాక్ ఒబామా వ్యాఖ్య ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజాస్వామిక వాదుల ఆమోదం పొందింది.

#### ఓటు హక్కు వజ్రాయుధం

ఓటు హక్కు అందరికీ వజ్రా యుధం అయింది. సామాన్యుని గొంతుకైంది. ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అధికారం వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వ బౌ మాధికారం అధికారం వుంటుంది. ఓటు హక్కు ద్వారా 5 ఏళ్ళకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వ భౌమాధికారాన్ని



వినియోగిస్తారు. ప్రజలే ప్రభువులు అమెరికా మాజీ అధ్యక్షులు "అబ్రహం లింకన్" అభిప్రాయం ప్రకారం "ప్రజలచేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం" ప్రజాస్వామ్యం అని నిర్వచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి తో పనిచేస్తూ ఓటరు నమోదు ఓటరు జాబితా తయారు 'దేశంలో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

#### ఓటు హక్కు నిర్లక్ష్యం

దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు1952 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2024నాటికి 66.10 శాతం మంది ఓటు వేశారు. కేవలం 22 శాతం మాత్రమే ఓటింగ్ పెరిగింది 72 ఏళ్లలో కేవలం 22% ఓటింగ్ పెరగడం గమనార్హం. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి.. యువత దేశ భవిత దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొనాలి యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.ఓటు వేయడం పై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువ వుంటుంది.పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి చూపడం లేదు. నోటుకు ఓటు ప్రజాస్వామ్యానికి చేటు ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి .డబ్బు మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది.రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులుఎరగా చూపి ఓటు వేయించు కుంటున్నారు . దేశంలో రాజకీయ పార్టీలు గెలుపే ఏజెండాగా పోటీ పడుతున్నాయి ధనబలం పెరిగి పోయింది.దేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య గణనీయంగా పెరిగింది . రాజకీయ పార్టీలు ఓట్లను అంగడి సరుకుగా మార్చి వేశాయి. రాజకీయ పార్టీలు హామీల హర్రసుపాట పాడుతూ ఓటర్లను వంచిస్తున్నారు.

#### పెరుగుతున్న ఎన్నికల వ్యయం

ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు.ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి విఘాతం గా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజా ప్రతినిదులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆనాయకుల తలరాత మార్చేది ఓటు" కాళోజీ అన్నట్లు "అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటి వాడో చూడాలి" ప్రజలకు ఇప్పటివరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులు గా ఎన్నుకొని అవినీతి రహిత' నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి.

#### ప్రలోభాలు వద్దు.. ఓటు వినియోగమే ముద్దు

భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు దళితులు ఆదివాసీలు తాడితులు పీడిత వర్గాలు రాజకీయంగా అభివృధి చెందటానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గం అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ఓటరుగా వున్నందుకుగర్వపడుతున్న ఓటు వేయడానికి సిద్దంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి. ఓటు వేద్దాం ప్రజాస్వామ్య పరిపుష్టికి పాటుపడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి.



– నేదునూరి కనకయ్య
అద్యక్షులు

---



## విద్యార్థినుల రక్షణే మా లక్ష్యం

### జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** విద్యార్థుల రక్షణే తమ లక్ష్యం అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలం శనివారం నాడు కేజీబీవీ పాఠశాల లో 30 లక్షల తో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. మునిసిపల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఎంయుడిఎ) నిధులతో నూతనంగా నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఉంటే అసాంఘిక శక్తులు, పాఠశాలలోకి ప్రవేశించే అవకాశం ఉండదని, కుక్కల లాంటి పెంపుడు జంతువులు కూడా రాకుండా ఉపాధ్యాయ వర్గం కృషి చేయాలని కోరారు. విద్యార్థినుల భద్రత పాఠశాల ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా కాంపౌండ్ వాళ్ళ నిర్మాణం ఎంతో అవసరమని తెలిపారు ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పాఠశాలల మౌలిక వసతులు మెరుగు పరచడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలి


### కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**సూర్యాపేట ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరుకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన పోలీస్ అధికారులను రిమూవ్ చేయాలని, రాజేష్ కుటుంబానికి మూడు కోట్ల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ కోదాడ పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేసినా అనంతరం సభ నిర్వహించడం జరిగింది ఈ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ చిలుకూరు మండలానికి చెందిన కర్ల రాజేష్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డాడు అనే నిపంతో పోలీసులు విచారణ పేరుతో ఆరు రోజులపాటు పోలీస్ స్టేషన్ లో ఉంచుకొని రాజేష్ ను చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వల్ల అతనికి సరైన వైద్యం అందించకపోవడంతో హైదరాబాద్ లో ఆసుపత్రిలో మృతి చెందారని అన్నారు. లాకప్ డెత్ కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉద్యోగం నుండి తొలగించకుండా ఇతర అధికారులను సస్పెండ్ చేయడం, బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారరమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు ఇదంతా కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి కనుసైగలోనే జరిగిందని వారు మండిపడ్డారు రాజేష్ కుటుంబానికి మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ లాకప్ డెత్ విషయమై స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. మంత్రి, ఎమ్మెల్యే చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయకపోవడం లో దాగి ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సై కి సంబంధం లేకుండా సీఐని సస్పెండ్ చేయటం, డీఎస్పీని బదిలీ చేయడంలో అర్థం లేదన్నారు. తక్షణమే మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ ఘటనకు కారణమైన చిలుకూరి ఎస్సై సురేష్ రెడ్డిని ఎస్సై ఉద్యోగం నుంచి రిమూవ్ చేసి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. వీరితో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు అలుగుల రాకేష్ రెడ్డి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు చింత కవిత శీలం సైదులు తో పాటు కర్ల రాజేష్ కుటుంబ సభ్యులు మరియు ఆయా మండల అధ్యక్షులు గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆహ్వానించారు అవమానించారు

### జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభలోకి పాత్రికేయుల ప్రవేశం నిషిద్ధం

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్, జనవరి 24 :** ఎంతో ప్రతిష్టాత్మకంగా మన దేశం కోసం మన ధర్మం కోసం జరిగే ధర్మరక్షణ సభ సమాజానికి వార్తలు అందించే పాత్రికేయులను లోపలికి అనుమతించకపోవడం దురదృష్టకరం. ఆర్ సి ఐ రహదారిలోని బాలాపూర్ లో మొదటి ఆంక్షలు పోలీసులవి. సుమారు మూడు కిలోమీటర్లు తిరిగి సభా స్థలికి వెళ్లాలని చెప్పడంతో అనేకమంది చిన్న పత్రికల పాత్రికేయులు తీవ్ర అవస్థలు పడి వెన్ను తిరగడం వారి వంతు అయ్యింది. అంతకుముందు వారం రోజుల నుండి అనేక సంస్థల వారు ధర్మరక్షణ సభను జయప్రదం చేయాలని బంగ్లాదేశ్ మరియు రోహింగా ముస్లిం లను అరెస్టు చేసి సభను జయప్రదం చేయాలని గౌరవంగా చెప్పిన సభాస్థలి వద్ద ఎలాంటి అనుభవం ఆర్ఎస్ఎస్ బిజెపి కార్యకర్తలు గణేశ్ సేన సమితి కార్యకర్తలు, కర్రలు పట్టుకొని పోలీసుల పాత్ర పోషించారు. పెద్ద పత్రికల వారికి పెద్ద పీట వేసిన ఈ సభ చిన్న పత్రికల వారికి అనుమతి నిరాకరించింది. అంతకుముందు వారం రోజుల నుండి ముఖ్యంగా ఆర్గాన్ న్యూస్ ఎక్కడ సమావేశం జరిగిన అక్కడకు వెళ్లి సమావేశానికి జయప్రదం చేయాలని "సంస్కృతి" "ధర్మంపై" దాడి దేవాలయాల ధ్వంసం చేయడం మన పండుగలపై భౌతిక దాడులపై వార్త కథనాలు ఇచ్చిన సమావేశంలోకి అనుమతించకపోవడం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో సమావేశాలను నిర్వహిస్తున్న పెద్దలు విషయాలను గమనంలోకి తీసుకొని రాజ్యాంగంలో "నాలుగో" స్థంభం అయిన పాత్రికేయులకు అనుమతి ఇస్తే మరొక పదిమందికి ఈ విషయం తెలిసేది ప్రభుత్వం దృష్టిలోకి ఈ విషయం వచ్చేది. కానీ సదరు నాయకులు పెద్ద పాత్రికేయులను తమ వాహనాలలో తీసుకువచ్చి చిన్న పాత్రికేయులపై చిన్నచూపు చూశారు అని పాత్రికేయులు ఆవేదన చెందుతున్నారు. అందుకే ఈ వార్తను అందజేయలేకపోతున్నందుకు చింతిస్తున్నాం.




## సామాజిక సేవలో నిమగ్నమైన రెండు దివ్య మందిరాలు అద్భుతం

### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** సమాజ సేవకు అంకితమైన సంతాన నాగేంద్ర స్వామి సహిత శ్రీ శక్తి మహా గాయత్రి మందిరం, ధ్యాన ప్రస్థం వార్షికోత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని భువనగిరి శాసనసభ్యులు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు వసంత పంచమి రోజున సంతాన నాగేంద్ర స్వామి సహిత శ్రీ శక్తి మహా గాయత్రి మందిరం తృతీయ వార్షికోత్సవం, అదేవిధం గా ధ్యాన ప్రస్థం ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక సేవ మరియు ఆరోగ్యకరమైన పరిస్థితులు ప్రజలకు తెలియజేసే యోగా కార్యక్రమాలతో విరజిల్లుతున్న ఈ రెండు దివ్య మందిరాలు హైదరాబాద్ వరంగల్ రహదారిలో ఉండడం, ఇవి ఒక దర్శనీయ క్షేత్రాలుగా విలసిల్లుతున్నాయని అన్నారు సుధూర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు విచ్చేసి సంతాన నాగేంద్ర స్వామి సహిత శ్రీ శక్తి మహా గాయత్రి మందిరాన్ని సందర్శిస్తే, పిల్లలు లేని వారికి పిల్లలు కలగడం ఖాయమని అన్నారు. గురూజీ విఠల్ శర్మ మాట్లాడుతూ, దేశ విదేశాలలో ఉన్న ఎంతోమంది, ఈ దేవాలయాన్ని సందర్శించుకున్న తర్వాత, వారు కోరుకున్న కోరికలు నెరవేరిన అనంతరం తిరిగి ఈ దేవాలయానికి, రావడానికి ప్రయత్నించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మూలమూర్తి పూజలు కలశ స్థాపన ఆవాహిక దేవత హవానం, స్థాపిత దేవత



హవనం, భోజన ప్రసాద వితరణ విజయవంతంగా జరిగింది. హైదరాబాదు నుండి ప్రత్యేకంగా మహిళలు సామూహిక లలితా పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో, శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు సత్యనారాయణ భాస్కర్ రావు జయలక్ష్మి బి శ్రీనివాస శర్మ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, తంగేళ్లపల్లి రవికుమార్ కూర వెంకటేశం, సిహెచ్ విశ్వేశ్వరరావు, ఆకవరం రమేష్, రామేశ్వరరావు, అక్కినేపల్లి లక్ష్మీనరసింహారావు, జంగటి భాస్కర్, నరోత్తమ రెడ్డి, శాఖపురం రవీందర్, పాలెం కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు. గౌరీభట్ల రామకృష్ణ శర్మ సిద్ధాంతి వైదిక నిర్వహణ లో పాలు పంచుకున్నారు.ల

## డ్రైవర్లు కంటి సమస్యలపై శ్రద్ధ వహించాలి

### వెంకటేశ్వర్లు ఐపీఎస్ చీఫ్ గెస్ట్ డిసిపి ట్రాఫిక్

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జనవరి 24 :** డ్రైవర్లు కంటి సమస్యలపై శ్రద్ధ వహించాలని ఐపీఎస్ చీఫ్ గెస్ట్ డిసిపి ట్రాఫిక్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం నాడు దిల్సుఖ్నగర్ బస్సు డిపోలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు ఆన్లైన్ ఆఫ్ లైన్ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు హైదరాబాదు డిపో రెండు డిఎం యం.కరు శ్రీ ఆధ్వర్యంలో ముగ్గురు డ్రైవర్లకి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తమ వృత్తి ధర్మాన్ని నిర్వహించిన నేపథ్యంలో వారిని అభినందించడంతోపాటు నగదు అవార్డులు అందజేసి సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జె టి సి స్పెషల్ గెస్ట్ రమేష్ చార్మినార్ ఏసిపి లక్ష్మణ్, ఈ డి జి హెచ్ జెడ్ ఖాన్ పాల్గొన్నారు రీజనల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని



అధిగమించేందుకు మీ ప్రాణాలను కాపాడకునేందుకు మీరే ముందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ హైదరాబాదు రెండు డిపో మేనేజర్ ఎం కరుణశ్రీ తో పాటు అన్ని రీజన్స్ డిపో మేనేజర్లు పాల్గొని డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కర్ణశ్రీ మా ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి డ్రైవరు కండక్టర్ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ప్రత్యేక చట్టాలకు నోచుకోని గిరిజన ఆదివాసీలు

### నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు పుట్టంగండి మూడవత్ శ్రీనివాస నాయక్

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జనవరి 24:** దేశంలో రాష్ట్రాలలో ఆదివాసుల, గిరిజనుల, హక్కుల కోసం పోరాటం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు పుట్టంగండి మూడవత్ శ్రీనివాస నాయక్ పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంత్ లాల్, తిరుగుబాటు చేశారని, జల్, జంగల్, జమీన్, కోసం సాయుధ పోరాటాలు చేసిన ఘనత గిరిజనులకు దక్కుతుందని అన్నారు. గిరిజనులు చేసిన పోరాటాలకు ప్రభుత్వాలు స్పందించకపోవడంతో చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించామని అనేకసార్లు ఓటమి చెందిన తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో తమ అస్తిత్వం కోసం అలుపెరగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నామని అన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు గిరిజనులు అని వారి నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళ కళలాడుతూ ఉండేవని సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు రక్షణ లేవు అని అన్నారు.



#### స్టేటస్ ఆఫ్ ఆదివాసి లైవ్లీవుడ్

ప్రొఫెషనల్ అసిస్టెంట్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఏప్రిల్ మాసంలో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసి లవ్లీ వుడ్ రిపోర్ట్ 20 21 ప్రకారం భారతదేశంలో ఆదివాసి జనాభా, ఆదివాసియేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలు కలిగి ఉందని, 86% మంది షెడ్యూల్ తెగలు ( ఎస్టీలు) ఉన్నారని నివేదిక పేర్కొందని అన్నారు వారిలో ఎక్కువ మంది కొండలు అడవులు తెగలుగా వర్గీకరణ పడ్డారని ఆదివాసీలు ఒడిస్సా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్,జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో, ఎక్కువగా జీవిస్తూ ఉన్నారని రాజ్యాంగం లోని ఆర్టికల్ 244 ఆదివాసి సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశించిందని ఈ ప్రాంతాలలో వీరు గుర్తింపును పెంపొందించడానికి వారి అభివృద్ధి ప్రక్రియలు ఏకీకృతం చేయాలని నిర్దేశించిందని అన్నారు.

#### గిరిజన సాంప్రదాయాలు నెట్టి వేయబడుతున్నాయి

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో1/70 చట్టం అమలులో ఉండి గిరిజనులు సాంప్రదాయ భూములను గిరిజన తెగలకే దక్కాలని గిరిజన ఇతరులకు షెడ్యూలు భూములపై ఎలాంటి హక్కు లేదని ఉభయ తెలుగు రాష్ట్రాలలో షెడ్యూలు ప్రాంతాలలో 48 శాతం సాంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి తెగల వాయిద్య పరికరాలు వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయని ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసి కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయని, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని గిరి పల్లెలు ఎన్నో ఉన్నాయని అన్నారు. విద్య, వైద్య, రవాణా, విషయంలో గిరిజనగూడాలు, తండాలు, నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నడవడానికి రోడ్లు తాగడానికి నీటి సౌకర్యం లేని పల్లెలు ఉన్నాయని ఇప్పుడు పోడు భూముల సమస్య అటవీ భూములకు పట్టాలు ప్రభుత్వం ఆయమయిషువి కాకుండా గ్రామ-సభల ద్వారా స్వయంపాలన ఉద్దేశిత పిసా చట్టాల అమలు కోసం గిరిజన ప్రాంతాలలో ఆదివాసి సంఘాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నాయని, ఏళ్లు గడుస్తున్న గిరిజనుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఫ్రీ లాంచ్ పేరుతో మోసాలు

- ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాని నిర్మాణ పనులు
- నిర్మాణ సంస్థ డైరెక్టర్ ఇంటి ముందే బాధితుల ధర్నా
- బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్

**కూకట్‌పల్లి :** హైదరాబాద్ మహానగరంలో సొంత ఇల్లు కొనాలనే పేద, మధ్య తరగతి ప్రజల ఆశలను ఆసరాగా చేసుకొని కొన్ని పెద్ద కన్స్ట్రక్షన్ సంస్థలు 'ఫ్రీ లాంచ్' పేరుతో మోసాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. నిర్మాణ పనులు పూర్తి కాకముందే కొనుగోలుదారుల నుంచి మొత్తం డబ్బులు వసూలు చేసి, ఆ తరువాత ఎలాంటి బాధ్యత తీసుకోకుండా తప్పించుకుంటున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి సంఘటనే కూకట్‌పల్లి ప్రాం తంలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లిలోని డీమార్ట్ సమీపంలో ఉన్న వైట్ వాటర్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2018 సంవత్సరంలో 'ఫ్రీ లాంచ్' పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసింది. ఒప్పందం ప్రకారం నిర్ణీత కాలంలో ఇండ్లను అందించాల్సి ఉన్నప్పటికీ, ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తి చేయడంలో సంస్థ విఫలమైందని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు సంస్థ డైరెక్టర్‌ను పలుమార్లు కలిసినా, "ఇంకా ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తాం" అంటూ మాటలు చెప్పి తప్పించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి స్పందన లేకపోవడంతో, ఆగ్రహించిన కొనుగోలుదారులు నిర్మాణ సంస్థ డైరెక్టర్ సంజయ్ సాలిక్ ఇంటి ముందు ధర్నాకు దిగారు. కొనుగోలుదారులను మోసం చేసి సకాలంలో ఇండ్ల నిర్మాణం చేయకుండా తప్పించుకుంటున్న బిల్డర్ వ్యవహారంతో అనేక కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితి నెలకొంది. దిక్కుతోచని స్థితిలో బాధితులు తీవ్ర అయోమయంలో ఉన్నారు. వేల కోట్ల రూపాయలు దండుకు ని ప్రజలను మోసం చేస్తున్న ఇలాంటి నిర్మాణ సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పరకాల :** పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన పంచగిరి భాస్కర్ కుటుంబ సభ్యులను టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ యాదవ్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా ఇద్దరి పిల్లల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి టి అర్ పి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తీర్మార్ మల్లన్న హామీ ఇచ్చారు అని, ఇద్దరి పిల్లల చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాల్నే లక్ష్మీ, టిఆర్పి పరకాల మండల అధ్యక్షుడు అడప బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి

**పరకాల :** పరకాల పట్టణం సి.ఎస్.ఐ కాలనీలో మడికొండ మధుసూదన -ప్రవీణ్ దంపతుల కుమార్తెలు యశ్న, మోక్షితలపుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారులకు ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## ఆత్మీయ అభినందన సభ

**పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం : సర్పంచ్ బండి రేణుక శంకర్**

**పరకాల :** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున చర్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్ష అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుకా శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్, ఉ ప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు భీముడి విజయ, తూర్పాటి ఐలయ్య, భనువారి తిరుపతమ్మ, పొడిశెట్టి బ్రహ్మం, మీనుగు దేవేందర్ ,శీలం కవిత, పరిషవేణి కుమారస్వామి, పరిష బోయిన స్వరూప, శీలం రాకేష్, గంగారం నాగలక్ష్మి, బొల్లారం ప్రత్యూష లను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాల కోసం వేట షురూ

- మున్సిపాలిటీల్లో అభ్యర్థుల కోసం వేట మొదలు పెట్టిన ప్రధాన పార్టీలు
- చురుకుగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్
- బిఆర్ఎస్ లో అన్నీ తానై ముందుకు సాగుతున్న చామకూర
- చాప కింద నీరుగా బిజెపి పయనం
- నోటిఫికేషన్ వెలువడేదే ఆలస్యం రంగంలోకి దూకేందుకు సిద్ధమౌతున్న ప్రధాన పార్టీలు




**మేడ్చల్ :** మున్సిపాలిటీల్లో హస్తం పార్టీ చురుకుగా, బిఆర్ఎస్ పరోక్షంగా, బిజెపి చాపకింద నీరులా వ్యూహాలు, ఎత్తుగడలతో గెలుపు గుర్రాల ఎంపిక కోసం ముందుకు సాగుతున్నాయి. కార్యకర్తలను సన్నద్ధం చేస్తూ, ఓటర్లను ఆకర్షించుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నా యి. ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానప్పటికీ, ఈ మూడు ప్రధాన పార్టీలు తమదైన పద్ధతుల్లో ఎన్నికల్లో గెలిచే అభ్యర్థుల వేట మొదలు పెట్టాయి. గెలుపుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

**మేడ్చల్ జిల్లాలో మూడు మున్సిపాలిటీలకు ఎన్నికలు:**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మేడ్చల్ జిల్లాలోనూ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమౌతోంది. జిల్లాలో కొత్తగా మూడు మున్సిపాలిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో, ఎల్లంపేట్, అలియాబాద్ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లున్నాయి. ఈ మూడింటిలో కలిపి మొత్తం 68 వార్డులను ఏర్పాటు చేసింది. వీటికి చైర్మన్లతో పాటు వార్డులకు కూడా రిజర్వేషన్లు కేటాయించింది. ఎల్లంపేట్ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని ఎస్టీ మహిళలకు, అలియాబాద్ చైర్మన్ పదవిని జనరల్ మహిళకు, మూడుచింతల్ పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఎస్సీ మహిళకు రిజర్వ్ చేసింది. అలాగే, వార్డులలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేశారు.

**చురుకుగా కాంగ్రెస్ కార్యకర్తలు :**

జిల్లాలోని మూడు మున్సిపాలిటీలను ఎట్టి పరిస్థుల్లోనూ దక్కించుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఉంది. ఆమేరకు కార్యకర్తలను సన్నద్ధం చేస్తోంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న వజ్రేష్ యాదవ్ బాధ్యత తీసుకుని పనిచేస్తున్నారు. ఇప్పటికే మూడు మున్సిపాలిటీల కార్యకర్తల సమావేశాలు నిర్వహించుకుని, ఇంచార్జీల ను సైతం నియ మించారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీకి ఇంచార్జీలుగా మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, మహేష్ గౌడ్ లు, అలియాబాద్ మున్సిపాలిటీకి పీసరీ మహిపాల్ రెడ్డి, నక్కప్రభాకర్ గౌడ్‌లు, మూడుచింతల పల్లి మున్సిపాలి టీకి అజయ్ కుమార్, అమర్ సింగ్ లు పార్టీ తరపున ఎన్నికల ఇంచా ర్జీలుగా వ్యవహరించనున్నారు. ఇక రాష్ట్ర పార్టీ మున్సి పల్ ఎన్నికల సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మల్కాజి గిరి పార్లమెం ట్ నియోజక వర్గం ఇంచార్జీగా నియమించడంతో ఆయన మూడు మున్సిపాలిటీల కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసి వెళ్ళారు. అభ్యర్థుల ఎంపికకు ప్రయత్నం చేస్తున్నారు.

**పరోక్ష పద్ధతుల్లో బిఆర్ఎస్ ఎన్నికల వ్యూహాన్ని రచిస్తున్న చామకూర :**

మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నీ తానై గెలుపుకు కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఉన్నా, మాజీ మంత్రి గా, మేడ్చల్ నియోజక వర్గం ప్రస్తుత ఎమ్మెల్యేగా చామకూరనే ఎన్నికల వ్యూహాన్ని రచిస్తున్నారు. ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహించకుండా, క్రీడలు, ఆలయాలు ప్రారంభిస్తూ పార్టీ కార్యకర్తలను ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. ఇంతకు ముందులా నేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా తన వద్దకే కార్యకర్తలను పిలిపించుకుని దిశా నిర్దేశం చేస్తున్నట్టు తెలుస్తోంది. మున్సిపాలిటీలకు ఇంచార్జీలను నియమించకుండానే మల్లారెడ్డి అన్నీ తానై అభ్యర్థుల ఎంపికకు చర్చలు చేస్తున్నారు.

**చాపకింద నీరులా బీజేపీ పయనం :**

ఇక బిజెపి చాప కింద నీరులా ప్రయాణం చేస్తూ, అభ్యర్థుల ఎంపికకు ప్రయత్నం చేస్తోంది. మల్కాజిగిరి ఎంపీ, బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ ఎల్లంపేట్ మున్సిపాలిటీలో తొలి దశ సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినప్పటికీ, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలలో మాత్రం అండర్ గ్రౌండ్ వ్యూహాలను పన్నుతూ ముందుకు సాగుతోంది. కాగా, బిజెపి కూడా ఈ మూడు మున్సిపాలిటీలకు ఇంచార్జీలను నియమించుకుని ఎన్నికల కు కార్యకర్తలను సన్నద్ధం చేస్తోంది. ఇందులో, ఎల్లంపేట్ మున్సి పాలిటీకి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీకి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మూడు చింతల పల్లి మున్సిపాలిటీకి ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాసులు ఇంచార్జీలుగా వ్యవహరించనున్నటు తెలిసింది. అయితే, పార్టీ వీరిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఇంచార్జీ అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమయ్యారు.

**రాజకీయ సందడి :**

త్వరలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో జిల్లాలో రాజకీయ పార్టీలో ఎన్నికల సందడి నెలకొంది. అటు మేడ్చల్, ఇటు అలియాబాద్ పట్టణాలు రాజకీయ నాయకుల సందడి మొదలైం ది. ఎన్నికల వ్యూహాలు, ఎత్తుగడలు, సభలు, సమావేశాలు, చర్చలతో ప్రధాన పార్టీల నాయకులు తలమునకలయ్యారు. మున్సిపాలిటీల్లో గెలుపు గుర్రాల కోసం వేట సాగిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందే ఆలస్యం రంగంలోకి దూకేందుకు సిద్ధమౌతున్నారు.

## ప్రజల ప్రాణ భద్రతే మనకు ముఖ్యం

**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మానం**



**బోడుప్పల్ :** ప్రయాణికుల ప్రాణభద్రతే ఆర్టీసీకి ముఖ్యమని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై. రవీందర్ అన్నారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రమాద రహితంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లను శాలువాలతో సన్మా నించి, నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై. రవీందర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ జీ. జగన్, డిపో మేనేజర్ కె. కవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై. రవీందర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ డ్రైవర్లు వాహనాలు నడపాలని, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాల కచ్చితమైన పాటింపు, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ జీ. జగన్ మాట్లాడుతూ.. ప్రమాద రహిత డ్రైవింగ్ ద్వారా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని అందిం చడం సాధ్యమవుతుందని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ల క్రమశిక్షణ, నిబద్ధత వల్లే సంస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. డిపో మేనేజర్ కె. కవిత మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మాసోత్సవాల ఉద్దేశం డ్రైవర్లలో అవగాహన పెంచడం తో పాటు బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడమేనని అన్నారు. ప్రమాద రహిత డ్రైవర్లను సన్మానించడం ద్వారా మిగతా డ్రైవర్లకు కూడా మంచి ప్రేరణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక సూచనలు, పాటించాల్సిన నియమాలను అధికారులు వివరించారు. అనంతరం ప్రమాద రహిత డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనంద రావు, ఎం.ఎఫ్. సత్తయ్య, అధికారులు వెంకటేశం, లక్ష్మి, ఉ ద్యోగులు పాల్గొన్నారు.

## బంగారు నంది అవార్డు అందుకున్న ప్రముఖ గాయకులు బాసారం భీమ్ రావు



**కూకట్ పల్లి :** సంగీతం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కూకట్ పల్లికి చెందిన ప్రముఖ గాయకుడు బాసారం భీమ్ రావు ప్రతిష్టాత్మకమైన బంగారు నంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళా రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రొఫెషనల్ సింగర్, మెలోడి క్వీన్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ యన్.ఇందిర ఆధ్వర్యంలో శోభన్ బాబు టాలెంటెడ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా చింతకుంట రామ్ మాణిక్యరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభావంతులైన కళాకారులను సత్కరించారు. ప్రముఖ గాయకుడు బాసారం భీమ్ రావుకి బంగారు నంది అవార్డు--2026ను ప్రదానం చేసి సత్కరించారు. హిమాయత్□నగర్□లోని అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో సంగీతం రంగంలో భీమ్ రావు చేసిన విశిష్ట సేవలను గుర్తించి అవార్డు అందజేశారు. వారి గానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని అనేక వేదికలపై ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శోభన్ బాబు పేరుతో ప్రతిభావంతులను సత్కరించడం గర్వకారణమని తెలిపారు. కళాకారులకు ఇటువంటి గుర్తింపులు మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రామకృష్ణ చంద్రమౌళి, అనురాధా దేవి, నేరెళ్ల మాల్యాద్రి, అంజని కుమారి, యామిని, శంకర్ నారాయణ, అల్లూరి విల్సన్ పలువురు ప్రముఖ కళాకారులు, సంగీత ప్రేమికులు, సాహితీవేత్తలు పాల్గొని భీమ్ రావుని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అన్న ప్రసన్న వేడుకలు

**కారేపల్లి :** సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చీమల రాజశేఖర్ కుమార్తె అన్న ప్రసన్న వేడుకలు రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీములవారిగూడెం గ్రామంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండల తాసిల్దార్ ఏ. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఎంపీడీవో శ్రీనివాస్, సర్వేయర్ కిరణ్ కుమార్, జీపీవోలు, మండల కార్యాలయ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే రేగులగూడెం గ్రామ సర్పంచ్ మూతి వీరస్వామి, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్, చాపల సొసైటీ చైర్మన్, రేగులగూడెం ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పత్రికా ప్రతినిధులు తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్, అదనపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**మేడ్చల్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం కలెక్టరేట్ రిటర్నింగ్ అధికారులు, అదనపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల ప్రవర్తన, నియమావళి తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు. క అలాగే, నామినేషన్లు స్వీకరించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన, పోటీ చేయనున్న అభ్యర్థులకు కేటాయించే సింబల్, పోస్టల్ బ్యాలెట్స్, బ్యాలెట్ పేపర్ ఇచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు , పోలింగ్ కంటే ముందు, పోలింగ్ సమయములో, పోలింగ్ పూ-ర్తయిన తర్వాత చేయవలసిన పనులపైన సవివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు చేయవలసిన ఖర్చుల వివరాలు, పోటీ చేయుచున్న అభ్యర్థులు చేసే ఖర్చుల కొరకు నిర్వహించే అకౌంట్ నిర్వహణ, వివిధ అంశాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్నిక పూర్తైన తదుపరిపరి కౌంటింగ్ ప్రక్రియ జరుగు విధానంపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సాంబశివరావు, ట్రైనింగ్, సిబ్బంది నిర్వహణ నోడల్ అధికారి విజయ కుమారి, మాస్టర్ ట్రైనర్స్ మురళీకృష్ణ, వేణు కుమార్, వెంకటేష్, ఎన్నికలలో పాల్గొననున్న అధికారులు పాల్గొన్నారు.

## అలియాబాద్, ఎం.సి.పల్లిలకు బిజెపి ఎన్నికల ఇంచార్జీల నియామకం

- అలియాబాద్‌కు శ్యాం సుందర్ గౌడ్, హనుమాన్ దాస్ లు
- ఎం.సి.పల్లి కి మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ల నియామకం

**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలకు బిజెపి ఎన్నికల ఇంచార్జీలను నియమించినట్టు తెలిసింది. ఇందులో అలియాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్ర పార్టీ ఇంచార్జిగా శ్యాం సుందర్ గౌడ్, జిల్లా పార్టీ ఇంచార్జిగా హనుమాన్ దాస్ లు నియమితులైనట్టు సమాచారం. అలాగే, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కి రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. దీనితో, వీరు ఇటీవల కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. కాగా అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలలో ఆ పార్టీ ఇంచార్జీ, మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు కలిసి ఎన్నికల్లో గెలుపొందే అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. గెలుపు గుర్రాల గుర్తింపులు భాగంగా, అలియాబాద్ మున్సిపాలిటీలో బిజెపి స్థానిక నాయకులు లాల్గడి మలక్ పేట్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల్లో కొంత మంది అభ్యర్థులను ఖరారు చేసినట్టు సమాచారం. అలాగే, ఈ రెండు మున్సిపాలిటీల్లో మిగిలిన డివిజన్లలోనూ తగిన అభ్యర్థులు అందుబాటులోనే ఉన్నారని, తమ పార్టీకి అభ్యర్థుల కొరత ఏమి లేదని, త్వరలోనే అభ్యర్థుల ఎంపిక ను పూర్తి చేసుకుని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే అభ్యర్థులను ప్రకటిస్తామని కూడా ఆ పార్టీ స్థానిక నాయకులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొంత మంది అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ వారిని అధికారికంగా ప్రకటించాల్సి



## వార్డు అభ్యర్థుల ఎంపికకు సమావేశమైన కాంగ్రెస్ ఇంచార్జీ

**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ యాడారం, తుర్కపల్లి వార్డులకు పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక కు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఇ న్చార్జి రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## భారత్-ఇరాన్ బంధం వందల ఏళ్ల నాటిది : ఖమేనీ ప్రతినిధి

**ఇరాన్ :** భారత్-ఇరాన్‌ల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భారత ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహీ పేర్కొన్నారు. భారత్ భాగస్వామిగా ఉన్న చాబహార్ పోర్టు పురోగతిపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఇరాన్‌పై ఆంక్షలు విధించడమేకాకుండా అణు కేంద్రాలపై నిఘా పెట్టిన కొన్ని అంతర్జాతీయ సంస్థలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని అన్నారు. భారత్‌కు చెందిన ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు. "భారత్-ఇరాన్ మధ్య మంచి సంబంధాలు, సహకారం ఉండాలని సుప్రీం లీడర్ కోరుకుంటున్నారు. ఇతర దేశాల ఆంక్షల వల్ల భారత్ ఎప్పుడూ ప్రభావితం కాలేదు. చాబహార్ పోర్టులో బాగా పనిచేస్తారని ఆశిస్తున్నా. ఇరు దేశాల మధ్య సంబంధాలు మూడువేల ఏళ్ల నాటివి. ఆ సమయంలోనూ భారత్‌కు చెందిన తాత్విక పుస్తకాలు ఉపయోగించేవాళ్లం. ప్రస్తుతం మా విశ్వవిద్యాలయాల్లోనూ గణితం, ఖగోళ శాస్త్రం, వైద్య విద్యను చదువుతున్నాం" అని హకీమ్ ఇలాహీ పేర్కొన్నారు. మధ్య ఆసియా దేశాలతో వాణిజ్యం చేసేందుకు కీలకంగా ఉన్న చాబహార్ పోర్టులో భారత్ పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ఓడరేవులో 10ఏళ్ల పాటు టెర్మినల్ నిర్వహణ కోసం భారత్-ఇరాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ.. ఈ పోర్టు విషయంలో మినహాయింపు ఇవ్వడంతో భారత్‌కు ఉపశమనం కలిగింది.

### ఇరాన్‌కు మద్దతుగా భారత్ ఓటు..

ఇరాన్‌లో ఇటీవల నిరసనలను విమర్శిస్తూ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి అత్యవసర సమావేశంలో ప్రవేశపెట్టిన ఓ తీర్మానానికి భారత్ వ్యతిరేకంగా ఓటు వేసింది. ఈ పరిణామంపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫథాలీ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఫ్రాన్స్, మెక్సికో, దక్షిణ కొరియా వంటి 25 దేశాలు ఓటింగ్‌కు మద్దతు పలుకగా.. భారత్, చైనా సహా ఏడు దేశాలు వ్యతిరేకించాయి. మరో 14 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.



## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు

### అమెరికా మంత్రి హింట్

**యూఎస్ :** భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు. కొన్నిరోజుల క్రితం అమెరికా వాణిజ్యమంత్రి హెవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణం అని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇరువురు మంత్రులు భిన్నమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.




## ట్రంప్ చేతిపై గాయం..

### అధ్యక్షుడి ఆరోగ్యంపై మరోసారి చర్చ..

**యూఎస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి చర్చ ప్రారంభమైంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన ఎడమ చేతిపై గాయం కన్పించడమే దానికి కారణం. దావోస్ వేదికగా గాజా శాంతి మండలిని ట్రంప్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆయన ఎడమ చేతిపై గాయం కన్పించింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అధ్యక్షుడి ఆరోగ్యంపై ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందించారు. శాంతిమండలి కార్యక్రమంలో బల్ల కార్నర్ తగలడంతో అధ్యక్షుడి చేతికి గాయమైందన్నారు. ట్రంప్ కూడా దీనిపై స్పందిస్తూ.. ఇదే విషయం పేర్కొన్నారు. తాను చాలా ఆరోగ్యంగా ఉన్నానని.. దెబ్బకు చికిత్స తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్లు సూచించిన దానికంటే ఎక్కువ మొత్తంలో ఆస్ప్రిన్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక, గతంలో కూడా ట్రంప్ చేతికి ఇలాంటి గాయాలు ఉన్న ఫొటోలు కన్పించాయి. అప్పుడు కూడా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారనే వార్తలు వచ్చాయి. అయితే, వైట్ హౌస్ వాటిని వెంటనే ఖండించింది. రక్తనాళాల్లో సమస్య ఉన్నట్లు నిర్ధరణ అయ్యిందని, అది వృద్ధుల్లో సాధారణంగా కనిపించేదేనని వెల్లడించింది.

# గగనతలంలో ఆత్మాహుతి దాడి

### ప్రయాణికులంతా సేఫ్



**సోమాలియా :** విమానాన్ని పేల్చేయాలని.. భద్రతాసిబ్బందికి చిక్కకుండా విమానం ఎక్కేశాడో సూసైడ్ బాంబర్. ఎక్కడ కూర్చుంటే అందరూ టార్గెట్ అవుతారో చూసుకొని మరీ కూర్చున్నాడు. విమానం గాల్లోకి లేవగానే వెంట తెచ్చుకున్న బాంబులతో తనను తాను పేల్చుకున్నాడు. అక్కడే సీన్ మొత్తం రివర్స్ అయి.. అద్భుతం చోటుచేసుకుంది. పదేళ్ల క్రితం సోమాలియాలో జరిగిన సంచలన ఘటన తాజాగా వైరల్ అవుతోంది. ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం.. 2016, ఫిబ్రవరి 2న సోమాలియా జాతీయుడైన అబ్దులాహి అబ్దిసలామ్ బోర్లే.. దాల్లో ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కాడు. విమానం సోమాలియా రాజధాని మొగదిషు నుంచి జిబౌటీకి బయల్దేరింది. విమానంలో ఎక్కడ కూర్చుంటే ఎక్కువ నష్టం వాటిల్లుతుందో అని గమనించిన బాంబర్.. పేలుడు పదార్థాలు న్న ల్యాప్‌టాప్‌తో మధ్యభాగంలోని సీటులో కూర్చున్నాడు. విమానంలో 70 మందికిపైగా ప్రయాణికులు.. ఏడుగురు సిబ్బంది ఉన్నారు. సమయం కోసం ఎదురు చూస్తున్న అతడు.. టేకాఫ్ అయిన 15 నిమిషాలకు..11,000 అడుగుల ఎత్తులో బటన్ నొక్కేశాడు. అప్పుడు అద్భుతమే జరిగింది. పేలుడు ధాటికి అతడి సీటు పక్కన ఒక మీటర్ సైజులో రంధ్రం పడింది. బాంబర్ చనిపోయాడు. విమాన రంధ్రం నుంచి భూమిమీద పడిపోయాడు. ప్రయాణికులకు ఏం జరుగుతుందో అర్థంకాలేదు. అందరూ ప్రాణాలు అరచేత పట్టుకొని ఉండిపోయారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశం ఇంధన ట్యాంకులకు అతి సమీపంలో ఉంది. అప్పుడే విమాన సిబ్బంది చాకచక్యంగా స్పందించారు. ఫ్లైట్ అటెండెన్స్ ముందుజాగ్రత్తగా ప్రయాణికులను విమానం వెనకవైపుగా తీసుకెళ్లారు. తాము పీడన సమస్యను ఎదుర్కొంటున్నామని చెప్పి.. మొగదిషు టవర్‌ను పైలట్లు అప్రమత్తం చేశారు. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ పేలుడులో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇక విమానం నుంచి పడిపోయిన బాంబర్ మృతదేహం సోమాలియాలోని బలాద్ ప్రాంతంలో దొరికింది. ఆ ఘటనకు సోమాలియా గ్రూప్ అల్ షబాబ్ బాధ్యత ప్రకటించుకుంది. పాశ్చాత్యదేశాల అధికారులను లక్ష్యంగా చేసుకొని ఆ బాంబుదాడి చేసినట్లు అప్పట్లో వెల్లడించింది. ఈ అంశంపై దాల్లో ఎయిర్ లైన్స్ అధిపతి మొహమ్మద్ ఇబ్రహీం యాసిన్ ఒలాద్ స్పందించారు. "వాస్తవంగా ఆ ఉగ్రవాది, ఇతర ప్రయాణికులు టర్కిష్ ఎయిర్ లైన్స్ విమానం ఎక్కాల్సింది. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ సర్వీసు రద్దయింది. టర్కిష్ ఎయిర్ లైన్స్ అభ్యర్థన మేరకు వారిని జిబౌటీకి తీసుకెళ్లేందుకు అంగీకరించాం" అని పేర్కొన్నారు. ఈ దాల్లో విమానం కూడా 20 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరడంతో అప్పటికీ తగినంత ఎత్తుకు ఎగరలేదు. దాంతో ప్లేన్‌లో పూర్తిస్థాయిలో పీడనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని అప్పట్లో పైలట్లు వెల్లడించారు.

## అమెరికాలో భార్య, బంధువులను చంపిన భర్త

### భయంతో దాక్కొన్న పిల్లలు



**యూఎస్ :** అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో శుక్రవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం.. కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతులను కుమార్ భార్య మీను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇక, ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిందితుడు అరెస్టయ్యాడని.. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొంది.

# బడ్జెట్ సమావేశాలు..

## ఎంపీ ఇంజినీర్ రషీద్‌కు కస్టడీ పెరోల్



**ఢిల్లీ:** ఉగ్రనిధుల కేసు నిందితుడు ఇంజినీర్ రషీద్ గత లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. త్వరలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఢిల్లీ కోర్టు శనివారం ఆయనకు కస్టడీ పెరోల్ జారీ చేసింది. జనవరి 28న ప్రారంభమయ్యే బడ్జెట్ సెషన్‌కు హాజరు కావడానికి రషీద్‌కు అనుమతి ఇస్తూ అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ ప్రశాంత్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల భద్రతతో ఆయన పార్లమెంట్‌కు హాజరవ్వనున్నట్లు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజినీర్ రషీద్ బారాముల్లా నియోజకవర్గం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, విజయం సాధించారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై 2లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019 ఆగస్టులో అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోని తిహాడ్ జైల్లో ఉన్నారు.

## ఆ విషయంలో ఎప్పటికీ క్షమాపణ కోరను : శశి థరూర్



**న్యూఢిల్లీ :** పార్లమెంటులో తాను ఎప్పుడూ పార్టీ నియమావళిని ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పైనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలు ఉన్నాయన్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన దౌత్యబృందాల్లో థరూర్ ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆయన వ్యవహారశైలిపై సొంత పార్టీ నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తన వైఖరిని సమర్థించుకున్నారు. ఈ విషయంలో ఎప్పటికీ క్షమాపణ కోరబోనన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు ముందు రాసిన ఆర్టికల్ గురించి ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గామ్ గురించి ఆర్టికల్ రాశానన్నారు. ఉగ్రదాడులకు తగినవిధంగా సైనిక ప్రతిస్పందన ఉండాలని స్పష్టంచేసినట్టు తెలిపారు. అభివృద్ధిపై దృష్టి సారించిన భారత్.. పాక్‌తో దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రశిబిరాలను లక్ష్యంగా పెట్టుకోవాలని రాసినట్లు వెల్లడించారు. ఆర్టికల్‌లో తాను చెప్పిన్నట్లుగా.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయడం ఆశ్చర్యపరిచిందన్నారు. దేశ భద్రత అంశంలో మనకు మనదేశమే ప్రాధాన్యమన్నారు.



## అమెరికాపై మంచు తుపాను..

### 8 వేల విమాన సర్వీసులు రద్దు

**యూఎస్ :** అమెరికాను భారీ మంచు తుపాను తాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్ సైట్ ఫ్లైట్ అవేర్ వెల్లడించింది. మున్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్దసంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయం కలగొచ్చని అంచనా వేసింది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

### అప్రమత్తం.. ఎమర్జెన్సీ విధింపు

వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని.. మిస్సోరి, ఇల్లినోయిలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఈ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.




## విదేశాల్లో భారత్ 'వాంటెడ్'..

### రెండేళ్లలో 70 మంది గుర్తింపు

**న్యూఢిల్లీ :** వివిధ కేసుల్లో నిందితులుగా ఉండి, పరారీలో ఉన్న వారిని గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. గత రెండేళ్లలో (2024-25) 'వాంటెడ్' జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నట్లు గుర్తించామని పేర్కొంది. అంతేకాదు.. ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది నిందితులు భారత్‌లో ఉన్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ తాజా నివేదికలో పేర్కొంది. పరారీలో ఉన్నవారిని విదేశాల్లో ఈ సంఖ్యలో గుర్తించడం గత దశాబ్దికాలంలో ఇదే ఎక్కువని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. వాంటెడ్ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గతేడాది విదేశాల నుంచి తిరిగి వచ్చారని భారత ప్రభుత్వం వెల్లడించింది. సీబీఐ కేసులకు సంబంధించి ఏడాది వ్యవధిలో 74 రొగేటరీ లెటర్స్ (దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ విదేశీ న్యాయస్థానాలకు రాసే లేఖ) పంపించామని, వీటిలో 54 సీబీఐ, మరో 20 రాష్ట్ర దర్యాప్తు బృందాలకు చెందినవని పేర్కొంది. ఇప్పటివరకు ఆయా దేశాల్లో మొత్తం 533 ఎల్‌ఆర్‌లు పెండింగులో ఉన్నాయని తెలిపింది.

## బెంగాల్‌లో 'సర్'.. ఎందుకంత హడావుడి : అమర్త్యసేన్




**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నోబెల్ గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ ఆందోళన వ్యక్తంచేశారు. కొన్నినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను హడావుడిగా నిర్వహించడం సరికాదన్నారు. ఈ మేరకు ఆయన జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. "ఇలాంటి ప్రక్రియలు చాలా జాగ్రత్తగా, తగిన సమయం తీసుకొని నిర్వహించాలి. అయితే బెంగాల్ విషయంలో అలా జరగడం లేదని భావిస్తున్నాను. కొన్నిసార్లు ఎన్నికల సంఘం అధికారులకే తగిన సమయం లేదనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో జన్మించిన చాలామంది భారత పౌరుల వలే నాక్కూడా జన్మ ధ్రువీకరణ పత్రం లేదు. ఓటర్‌గా నా అర్హతను నిరూపించుకోవడానికి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి వచ్చింది. నా సమస్య తీరింది. అయితే అందరూ ఇంతవేగంగా స్పందించలేకపోతే.. వారి సంగతి ఏంటి..? నా సొంత నియోజకవర్గం శాంతి నికేతన్‌లో నాకున్న ఓటు హక్కు గురించి అధికారులు ప్రశ్నించారు. ఇతర వివరాలు అడిగారు. ఇవన్నీ ఇప్పటికే రికార్డుల్లో భద్రపరిచి ఉన్నాయికదా..?" అని ప్రశ్నించారు. ఇదిలాఉంటే.. సర్ విచారణకు హాజరుకావాలని అమర్త్యసేన్‌కు ఈసీ నోటీసులు ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. "ఆయన ఒక నోబెల్ గ్రహీత. దేశం గర్వించదగ్గ ఆయనను విచారణకు ఎలా పిలుస్తారు?" అని తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఈ సర్‌ను కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కాగా.. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి. గతేడాది తొలిదశ బిహార్‌లో పూర్తయింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. బెంగాల్‌లోనూ సర్ ముసాయిదా జాబితా విడుదలయింది.

# వాహనాల టైర్లు కేవలం
# నలుపు రంగులోనే ఎందుకుంటాయి?



ప్రపంచం రంగులమయం. మనం వాడే చాలా వస్తువులు వివిధ రంగుల్లో దొరుకుతాయి. కానీ, వాహనాల టైర్ల విషయంలో మాత్రం నలుపు తప్ప ఇంకేమీ ఊహించుకోలేం. అలా ఎందుకు? ఇది కేవలం డిజైన్ కోసమో లేక యాదృచ్ఛికమో కాదు. దీని వెనుక సైన్స్ దాగి ఉంది. సాధారణంగా టైర్లు తయారయ్యేది రబ్బరుతో. స్వచ్ఛమైన సహజ రబ్బరు లేత గోధుమ లేదా పాల రంగులో ఉంటుంది. దీన్ని నేరుగా రోడ్డుపై వాడితే త్వరగా అరిగిపోవడం, వేడికి కరిగిపోవడం లేదా సులువుగా పాడైపోవడం జరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు రబ్బరు మిశ్రమంలో కార్బన్ బ్లాక్‌ను కలుపుతారు. ఇదే టైర్లకు నలుపు రంగును ఇస్తుంది. టైర్లకు నలుపు రంగును ఇచ్చే ఈ కార్బన్ బ్లాక్ ఒక శక్తిమంతమైన ఫిల్లింగ్ మెటీరియల్. ఇది రబ్బరుతో కలిసి బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. దీని వల్ల టైర్ మన్నిక పెరిగి దీర్ఘ కాలం అరిగిపోకుండా ఉంటుంది. వాహనం నడుస్తున్నప్పుడు టైర్లు రోడ్డుతో రాపిడి చెందడం వల్ల వేడెక్కుతాయి. కార్బన్ బ్లాక్ వేడిని సమర్థంగా గ్రహించి టైర్ ఉపరితలం అంతటా పంపిణీ చేస్తుంది. దీని వల్ల ఒకే చోట వేడి పోగుపడి టైర్ పేలకుండా ఉంటుంది. ఎండలోని అతినీలలోహిత కిరణాలు రబ్బరును దెబ్బతీసి పగుళ్లు వచ్చేలా చేస్తాయి. కార్బన్ బ్లాక్ ఒక అద్భుతమైన యూవీ స్టెబిలైజర్‌గా పనిచేసి టైర్లకు పగుళ్లు రాకుండా కాపాడుతుంది.



బిజినెస్



## అన్ని అవసరాలకూ
# ఒకటే కార్డ్..
### డెబిట్ కమ్ క్రెడిట్ కార్డు తేనున్న వీసా

రవి ఏటీఎంకి వెళ్లి తన డెబిట్ కార్డుతో కొంత నగదు విత్‌డ్రా చేశాడు. ఆపై షాపింగ్‌కు వెళ్లాడు. అక్కడ రూ.10వేలు విలువైన వస్తువులను కొనుగోలు చేశాడు. పెద్ద మొత్తం కావడంతో తన పర్సులో ఉన్న క్రెడిట్ కార్డును వినియోగించాడు. అలా తనకు నాలుగైదు బ్యాంకులకు సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డులున్నాయి. దీంతో పర్సు మొత్తం వాటితోనే నిండిపోయింది. ఇలాంటి సందర్భంలో రెండింటికీ ఒకటే కార్డు ఉంటే ఎంత బాగుణ్ణో అనుకున్నాడు. ఒక్క రవికే కాదు.. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. అలాంటి వారి కోసమే ప్రముఖ కార్డు నెట్‌వర్క్ సంస్థ వీసా.. క్రెడిట్ అండ్ డెబిట్ కార్డును తీసుకురాబోతోంది. ఈ తరహా కార్డు జపాన్‌లో విజయవంతం కావడంతో భారత్‌కూ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ (వీసా ఫ్లెక్స్) పేరుతో వీసా తీసుకురాబోయే ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులా వినియోగించుకోవచ్చు. లావాదేవీ విలువను బట్టి, మర్చంట్ టైప్‌ను బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. కార్డుపై ఉండే 16 నంబర్ల సంఖ్యలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. చిన్న చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు.. పెద్ద లావాదేవీలకు క్రెడిట్ కార్డు అని సంబంధిత మొబైల్ బ్యాంక్ యాప్‌లో సెట్ చేసుకోవచ్చు. అవసరమైతే దీన్నో ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. దీనివల్ల వేర్వేరు అవసరాల కోసం వేర్వేరు కార్డులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని ఉండబోదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ 'బిజినెస్ స్టాండర్డ్'తో పేర్కొన్నారు. జపాన్‌లో సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్, సుమిటోమో మిత్సుయి కార్డ్ కంపెనీతో కలిసి వీసా సంస్థ ఆలివ్ పేరిట ఈ తరహా కార్డును లాంచ్ చేసింది. దీనిద్వారా డెబిట్, క్రెడిట్, రివార్డు పాయింట్స్‌ను యాక్సెస్ చేసుకునే వెసులుబాటును కల్పిస్తోంది. సుమారు 50 లక్షల మంది కస్టమర్లు దీన్ని వినియోగిస్తున్నారు. వియత్నాంలోనూ ఇలాంటి సేవలనే వీసా నెట్‌వర్క్ ప్రారంభించింది. భారత్‌లోనూ ఈ కార్డును తీసుకొచ్చేందుకు నియంత్రణ సంస్థల ఆమోదం కోసం వేచి చూస్తోంది. వివిధ బ్యాంకులతో కలిసి ఈ కార్డును తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. గతంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెబిట్ కమ్ క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. ఇందులో రెండు చిప్‌లు, రెండు వేర్వేరు నంబర్లు ఉంటాయి. ఒకవైపు డెబిట్ కార్డులా, ఇంకోవైపు క్రెడిట్ కార్డులా ఉపయోగించుకోవచ్చు.



ఆఫ్ఘాన్ న్యూస్


# బంగ్లాదేశ్ ఔట్.. స్కాట్లాండ్‌కు ఛాన్స్

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌కు బంగ్లాదేశ్ దూరమైంది. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ ఆడనుంది. ఈ మేరకు అన్ని సభ్యదేశాలకు సమాచారం అందించినట్లు ఐసీసీ వర్గాలు వెల్లడించాయి. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని, తమ మ్యాచ్‌ల్ని శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. ఆ అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది. ఐసీసీ భద్రత అంచనా నివేదిక బంగ్లా జట్టుకు భారత్‌లో ఎలాంటి ప్రత్యక్ష ముప్పు లేదని పేర్కొంది. అయినా.. భారత్‌కు వెళ్లడానికి బంగ్లా నిరాకరిం చడంతో ప్రస్తుత ర్యాంకింగ్స్ ఆధారంగా ఆ స్థానాన్ని స్కాట్లాండ్‌తో భర్తీ చేస్తున్నట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వర్గాలు ధ్రువీకరించాయి. టీ20 ప్రపంచ కప్‌లో ఆడకూడదని నిర్ణయించుకోవడంతో బీసీబీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. పార్టిసిపేషన్ కింద వచ్చే 5,00,000 డాలర్లు కోల్పోనుంది.

### స్కాట్లాండ్ ఏ గ్రూప్‌లో?

ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచ కప్ జరగనుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ సారి టోర్నీలో 20 జట్లు పాల్గొంటున్నాయి. బంగ్లాదేశ్ స్థానంలో టీ20 ప్రపంచ కప్‌లో ఆడనున్న స్కాట్లాండ్ గ్రూప్ సిలో ఉంది. కోల్‌కతా వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ముంబయిలో ఫిబ్రవరి 17న నేపాల్‌ను ఢీ కొట్టనుంది. స్కాట్లాండ్ ఇప్పటివరకు ఐదుసార్లు టీ20 ప్రపంచకప్‌లో పోటీపడింది. 2024 ఎడిషన్‌లోనూ ఆడిన ఆ జట్టు ఆస్ట్రేలియాను ఓడించినంత పనిచేసింది. స్కాట్లాండ్ నిర్దేశించిన 181 పరుగుల టార్గెట్‌ని ఛేదించడానికి ఆసీస్ చెమటోడ్చింది. 5 వికెట్లు కోల్పోయి 19.4 ఓవర్లలో టార్గెట్‌ను అందుకుంది.









## అతడు ఆత్మవిశ్వాసంతో ఆడాడు
### : సునీల్ గావస్కర్

రాయ్‌పుర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 37 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 468 రోజులు, 24 ఇన్నింగ్స్‌ల తర్వాత హాఫ్‌సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ చక్కగా బ్యాటింగ్ చేశాడని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ కొనియాడాడు. అతడు బ్యాటింగ్‌లో టెక్నికల్‌గా కొన్ని మార్పులు చేసుకుని తిరిగి ఫామ్ అందుకున్నాడని ప్రశంసించాడు. 1.1 ఓవర్లకు టీమ్‌ఇండియా 2 వికెట్లు కోల్పోయి 6 పరుగులతో ఉన్న విషమ పరిస్థితుల్లో సూర్యకుమార్ బ్యాటింగ్‌కు దిగాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మొదటి 11 బంతులు నెమ్మదిగా ఆడిన సూర్యకుమార్ తర్వాత పుంజుకున్నా డు. ఈ క్రమంలో తన అర్ధశతకాన్ని కేవలం 23 బంతుల్లోనే సాధించడం విశేషం. 'సూర్యకుమార్ యాదవ్ మొదటి 11 బంతులు చాలా నెమ్మదిగా ఆడాడు. సూర్య, ఇషాన్ కిషన్ మూడో వికెట్‌కు 122 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఇందులో 76 పరుగులు ఇషాన్ బాదాడు. (సూర్య 39 పరుగులు చేశాడు.) ఈ సమయంలో సూర్యకుమార్ తన పరిణితి ప్రదర్శించాడు. అవతల బ్యాటర్ అద్భుతంగా పరుగులు రాబడుతున్నప్పుడు సూర్య అతడికే ఎక్కువ బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చేలా చూశాడు. ఎప్పుడైతే ఇషాన్ కిషన్ పెవిలియన్‌కు చేరాడో.. అప్పుడు సూర్యకుమార్ యాదవ్ తన గేరు మార్చాడు. బంతిని బౌండరీలకు తరలించాడు. అతడు మొదట సాధ్యమైనంత స్ట్రెయిట్‌గా ఆడేందుకు ప్రయత్నించాడు. తర్వాత తన ఫేవరెట్ షాట్లతో చెలరేగిపోయాడు. వరల్డ్‌కప్‌నకు ముందు సూర్యకుమార్ యాదవ్ ఫామ్ అందుకోవడం టీమ్‌ఇండియాకు శుభపరిణామం' అని గావస్కర్ అన్నాడు. 'అతడు తన టీ20 కెరీర్‌ను జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్కూప్ షాట్‌తో సిక్స్ కొట్టడం ద్వారా ప్రారంభించాడు. అయితే అతడు ఆ ఒక్క షాట్‌నే నమ్ముకోకుండా.. స్ట్రెయిట్ షాట్లు ఆడేందుకు ప్రయత్నించాడు. చక్కటి టైమింగ్‌తో స్ట్రెయిట్ డ్రైవ్స్ ఆడాడు. బంతిని మిడిల్ ఆఫ్ ది బ్యాట్‌తో ఆడినప్పుడు బ్యాటర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సూర్యలోనూ అది కనిపించింది' అని సునీల్ గావస్కర్ విశ్లేషించాడు. కొంతకాలంగా ఫామ్‌లేమితో బాధపడుతున్న సూర్యకుమార్ యాదవ్.. నాగ్‌పుర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి టీ20లో రిథమ్‌లోకి వచ్చాడు. ఆ మ్యాచ్‌లో అతడు నాలుగు ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 22 బంతుల్లో 32 పరుగులు సాధించాడు. రెండో టీ20లో అతడు 9 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 37 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మూడో టీ20లోనూ సూర్యకుమార్ బ్యాట్ నుంచి మెరుపులు చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## టీమ్‌ఇండియా ఎంతమంది బౌలర్లతో
# బరిలోకి దిగాలంటే.. : హర్భజన్ సింగ్

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు భారత జట్టుకు ఓ కీలకమైన సూచన చేశాడు. భారత్ ఈ మెగాటోర్నీలో కచ్చితంగా అయిదుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాలని సూచించాడు. రాయ్‌పుర్ వేదికగా జరిగిన రెండో టీ20 సందర్భంగా కామెంట్రీలో అతడు ఈ వ్యాఖ్యలు చేశాడు. 'భారత్.. టీ20 వరల్డ్‌కప్‌లో అయిదుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాలి. బ్యాటర్లు బహుశా మ్యాచుల్ని గెలిపిస్తారేమో.. కానీ బౌలర్లు టోర్నమెంట్లనే గెలిపిస్తారు. కుల్‌దీప్‌యాదవ్, వరుణ్‌చక్రవర్తి జోడీని కచ్చితంగా వరల్డ్ కప్‌లో ఆడించాలి. వీరు బ్యాటర్ల భాగస్వామ్యాలను సమర్థంగా విడగొడతారు. మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేస్తారు. తేమ పరిస్థితుల్లో, ఫ్లాట్ పిచ్ మీద కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.. ఇద్దరూ అద్భుతంగా బౌలింగ్ చేశారు' అని హర్భజన్ సింగ్ కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో వారిద్దరూ 70 పరుగులిచ్చి మూడు వికెట్లు కూల్చారు. కుల్‌దీప్ యాదవ్ 35 రన్స్ ఇచ్చి రెండు వికెట్లు తీసుకుంటే, వరుణ్ చక్రవర్తి కూడా అన్నే పరుగులిచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.. ఈ అయిదుగురూ నిజమైన వికెట్ టేకర్స్. 8 మంది బ్యాటర్లతో భారత్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ఒకవేళ త్వరగా వికెట్లు పడ్డా.. బ్యాటింగ్ డెప్త్ వల్ల తేలిగ్గా 14 నుంచి 15 ఓవర్లకు వరకు మ్యానేజ్ చేయొచ్చు. ప్రయోగాలు హోం సిరీస్‌ల్లో చేసుకోవచ్చు. కానీ.. గ్లోబల్ టోర్నమెంట్లలో క్లారిటీ, బ్యాలెన్స్ ఉండాలి. మ్యాచ్ విన్నర్లనే ఆడించాలి' అని హర్భజన్‌సింగ్ కుండబద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.




## స్మృతి మంధాన పెళ్లి రద్దుపై
# సంచలన ఆరోపణలు

టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ పెళ్లి రద్దు కావడం వెనుక అత్యంత దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై స్మృతి బాల్య మిత్రుడు విధాన మానే చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. నవంబర్ 23, 2025న మహారాష్ట్రలోని సాంగ్లీలో స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం ఘనంగా జరగాల్సి ఉంది. కానీ పెళ్లి రోజే ముహూర్తం ఆగిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అప్పట్లో స్మృతి తండ్రికి ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రిలో చేరడం వల్లే పెళ్లి వాయిదా పడిందని భావించారు. కానీ అసలు కారణం అది కాదని, పలాష్ ముచ్చల్ మోసం చేయడమేనని ఇప్పుడు తేలింది. స్మృతి మంధాన చిన్ననాటి స్నేహితుడు విధాన మానే ఓ ఇంటర్వ్యూలో పలాష్‌పై సంచలన ఆరోపణలు చేశారు. "పెళ్లి వేడుకలు జరుగుతున్న సమయంలో పలాష్ మరో మహిళతో కలిసి పడకగదిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. ఆ దృశ్యాన్ని చూసి మేమంతా షాక్ అయ్యాం. ఆ సమయంలో అక్కడ ఉన్న భారత మహిళా క్రికెటర్లు ఆగ్రహంతో పలాష్‌ను చితకబాదారు" అని విధాన మానే వెల్లడించారు.కేవలం స్మృతిని మోసం చేయడమే కాకుండా, పలాష్ తన దగ్గర నుంచి కూడా భారీగా డబ్బులు వసూలు చేశాడని విధాన మానే ఆరోపించారు. ఒక సినిమా నిర్మిస్తానని చెప్పి పలాష్ తన దగ్గర రూ. 40 లక్షలు తీసుకున్నాడని, కానీ ఇప్పటివరకు సినిమా తీయలేదని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పెళ్లి రద్దు అయినప్పటి నుంచి పలాష్ తన ఫోన్ కాల్స్ ఎత్తడం లేదని, అతను ఓ పెద్ద మోసగాడని విధాన మానే మండిపడ్డారు.స్మృతి మంధాన కుటుంబం ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. పలాష్ పెళ్లి చేసుకుని సాంగ్లీలోనే స్థిరపడతాడని తాము ఆశించామని, కానీ అతని అసలు స్వరూపం బయటపడటంతో స్మృతి తండ్రి మనస్తాపానికి గురై అనారోగ్యం పాలయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మృతి ఈ చేదు జ్ఞాపకాల నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తోంది.





### 3 లక్షల స్కూటర్లను రీకాల్ చేసిన యమహా..

దిల్లీ: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ యమహా మోటార్ ఇండియా 3 లక్షల స్కూటర్ల రీకాల్ చేపట్టింది. స్కూటర్ బ్రేక్‌లో లోపాన్ని సరిదిద్దేందుకు వాహనాలను వెనక్కి రప్పిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. రే జెడ్‌ఆర్ 125 ఎఫ్‌ఐ హైబ్రిడ్, ఫ్యాసినో 125 ఎఫ్‌ఐ హైబ్రిడ్ మోడళ్లు ఇందులో ఉన్నాయి. 2024 మే 2 నుంచి 2025 సెప్టెంబర్ మధ్య తయారైన ఈ 125 సీసీ మోడళ్లకు సంబంధించి 3,06,635 వాహనాలను స్వచ్ఛందంగా రీకాల్ చేపట్టినట్లు యమహా ఓ ప్రకటనలో తెలిపింది. ఈ స్కూటర్ల ఫ్రంట్ బ్రేక్ కాలిపర్ పనితీరు కొన్ని సందర్భాల్లో సరిగా ఉండడం లేదని గుర్తించి ఈ రీకాల్ చేపట్టినట్లు పేర్కొంది. ఉచితంగానే పార్టును రీప్లేస్ చేసి ఇస్తామని, వాహనదారులకు వ్యక్తిగతంగా సమాచారం అందుతుందని కంపెనీ తెలిపింది.




## ఫోన్‌పే ఐపీఓ..
### వాటాల అమ్మకానికి ముందుకు రాని షేర్‌హోల్డర్లు

ఒక కంపెనీకి పబ్లిక్ ఇష్యూకు వస్తుందంటే.. అందులో మొదట్లో పెట్టుబడి పెట్టిన వారు తమ వాటాలను విక్రయిస్తుంటారు. అందినకాడికి లాభాలను వెనకేసుకుంటారు. ఒకవేళ కంపెనీ వృద్ధికి ఇంకా అవకాశం ఉందని భావిస్తే కొద్ది మొత్తంలో షేర్లను అట్టిపెట్టుకోవడం చూస్తుంటాం. త్వరలో ఐపీఓకు రానున్న ఫోన్‌పే విషయంలో పరిస్థితి అందుకు భిన్నం! ఈ కంపెనీలో ప్రస్తుతం వాటాదారులెవరూ షేర్లను విక్రయించడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. 2026లో అతిపెద్ద ఐపీఓగా ఫోన్‌పే రాబోతోంది. ఇప్పటికే సెబీ దీనికి ఆమోదం తెలిపింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. అంటే కంపెనీ కొత్తగా ఎలాంటి షేర్లూ జారీ చేయడం లేదు. ఇప్పటికే ఉన్న షేర్‌హోల్డర్లు తమ వాటాలను విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగా ఫోన్‌పేలో ప్రధాన వాటాదారు అయిన వాల్‌మార్ట్ (72 శాతం వాటా ఉంది) సుమారు 9% (45.9 మిలియన్ షేర్లు) అమ్మేతోంది. మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ఫైనాన్స్ 36.78 లక్షల షేర్లు (0.7 శాతం), టైగర్ గ్లోబల్ 10.39 లక్షల షేర్లను (0.2 శాతం) చొప్పున వాటాలు విక్రయించనున్నాయి. ఇతర వాటాదారులు ఎవరూ తమ వాటాలను విక్రయించడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. సెబీ నిబంధనల ప్రకారం.. లిస్టెడ్ కంపెనీలు కనీసం 10శాతం వాటా విక్రయించాల్సి ఉంటుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వాల్‌మార్ట్ తన వాటాను తగ్గించుకుంటోంది. మరోవైపు ఫోన్‌పేలో జనరల్ అట్లాంటిక్ గతేడాది 600 మిలియన్ డాలర్ల పెట్టుబడితో తన వాటాను 8.9 శాతానికి మరింత పెంచుకుంది. ఈ లావాదేవీలో భాగంగా వ్యవస్థాపకులు, ఉద్యోగులు తమ స్టాక్ ఆప్షన్లను ఎక్సర్‌సైజ్ చేసి షేర్లుగా మార్చుకున్నారు. వారు టాక్స్ లయబిలిటీ కవర్ చేయడంలో భాగంగా 39% షేర్లను జనరల్ అట్లాంటిక్‌కు విక్రయించారు.



# ఏప్రిల్ 10న స్వయంభు విడుదల




యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# విడుదలకు సిద్ధమైన అనుపమ 'డ్రాగన్'

టాలీవుడ్ క్యూట్ సెన్సేషన్ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉంది. ఇటీవల 'డ్రాగన్', 'జెఎస్కే' వంటి చిత్రాలతో విజయాలను అందుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు మరో ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అనుపమ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'లాక్ డౌన్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. గత ఏడాదిలోనే షూటింగ్ పూర్తి చేసుకున్నప్పటికీ, పలు సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ, ఎట్టకేలకు ఈ నెలాఖరున ఆడియన్స్‌ను పలకరించబోతోంది. ఏఆర్ జీవా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో చార్లీ, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, నిరోషా వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గత ఏడాది వచ్చిన లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'పరదా' బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది, అందుకే ఈ 'లాక్ డౌన్' సినిమాపై అనుపమ భారీ ఆశలే పెట్టుకుంది. ఒక గదిలో చిక్కుకున్న యువతి ఎదుర్కొన్న ఉత్కంఠభరితమైన పరిణామాల నేపథ్యంలో ఈ థ్రిల్లర్ సాగనుంది. అనుపమ నటన ఈ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక వరుస హిట్లతో దూసుకుపోతున్న అనుపమ ఖాతాలో ఈ సినిమా మరో విజయాన్ని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ మూవీ ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.

# 29న నెట్‌ఫ్లిక్స్‌లో ఛాంపియన్



తెలంగాణ రాజకార్లను ఎదురొడ్డిన బైరాన్‌పల్లి గ్రామ కథ ఆధారంగా రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'ఛాంపియన్' గత డిసెంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చి మంచి టాక్ తెచ్చుకుంది. ఇందులోని గిరగిరతో పాటు పాటలు హిట్ అయ్యాయి. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'నెట్‌ప్లిక్స్' లో ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్, అవంతిక, రచ్చరవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులోని 'గిర గిర గింగిరాగిరే' పాట విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లి లాంటి కొన్ని ఊళ్లు మాత్రం వీరోచితంగా పోరాడుతూ అందరిలో స్వాతంత్ర్య కాంక్ష రగిలించే ప్రయత్నం చేస్తుంటాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. కానీ, దారితప్పి బైరాన్‌పల్లికి వెళతాడు? దానికి కారణమేంటి? ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ.



## 'చాయ్ వాలా'ని హిట్ చేయండి : సజ్జనార్

**ఫిలింనగర్ ఆర్గాన్ న్యూస్ (జనవరి 24) :** శివ కందుకూరి హీరోగా హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాధా వి పాపుడిప్పు నిర్మించిన చిత్రం 'చాయ్ వాలా'. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, తేజు అశ్విని, రాజ్‌కుమార్ కసిరెడ్డి, చైతన్య కృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ప్రమోద్ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. వెంకట్ ఆర్ పాపుడిప్పు సహ నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతమందించారు. ఈ మూవీని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో టైటిల్ సాంగ్‌ను శుక్రవారం నాడు విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సిటీ కమిషనర్ సజ్జనార్, నీలోఫర్ ఫౌండర్ బాబురావు, కిమ్స్ ఎండీ రవి కిరణ్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో.. సిటీ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ .. 'మన జీవితంలో చాయ్ అనేది ఎంతో ముఖ్యమైనదిగా మారింది. ఈ 'చాయ్ వాలా' టైటిల్ సాంగ్ చాలా బాగుంది. శివ కందుకూరి లాంటి యంగ్ హీరో, రాజీవ్ కనకాల లాంటి సీనియర్ యాక్టర్స్ ఇందులో నటించారు. నీలోఫర్ బాబుగారు అందరికీ స్ఫూర్తి. ఆయన ఈ మూవీని ఎక్కువగా ప్రమోట్ చేయాలి. ఫిబ్రవరి 6న ఈ చిత్రం రాబోతోంది. అందరూ ఈ మూవీని చూసి హిట్ చేసి, యంగ్ టీంని ఆశీర్వదించాలి అన్నారు. నీలోఫర్ ఫౌండర్ బాబురావు మాట్లాడుతూ .. ఈ 'చాయ్ వాలా' కార్యక్రమానికి నన్ను పిలవడం ఆనందంగా ఉంది. చాయ్ అంటే అందరికీ ఓ ఎమోషన్. చాయ్ వాలా అనే పేరు పెట్టడం నాకు చాలా సంతోషంగా ఉంది. సజ్జనార్ గారి హస్తవాసి చాలా మంచిది. ఆయన చేతుల మీదుగా పాట రిలీజ్ అవ్వడం సంతోషంగా ఉంది' అని అన్నారు.



## ప్రియాంక చోప్రా కు మహేష్ బాబు ప్రశంసలు

**ఫిలింనగర్ ఆర్గాన్ న్యూస్ (జనవరి 24) :** యూనివర్సల్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రాను ప్రశంసిస్తూ ప్రిన్స్ మహేష్ బాబు ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఆమె లీడ్ రోల్ చేసిన "ది బ్లఫ్" మూవీ ట్రైలర్ ఇటీవల రిలీజ్ అయింది యాక్షన్ ట్రైలర్ లో ప్రియాంక అద్భుతంగా నటించారని పొగిడారు. మూవీ టీం కి ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ సినిమా ఫిబ్రవరి 25న విడుదలవుతుంది. మహేష్ బాబు రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న వారణాసి సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే..

## 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' నుండి సాంగ్ రిలీజ్




**ఫిలింనగర్ ఆర్గాన్ న్యూస్ (జనవరి 24) :** బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్ మండెం వర్క్ ఫ్రం హోం సినిమా నిర్మించారు. అరుణ్ చిలువేరు, ప్రకాష్ చెరుకూరి సంగీతం సమకూర్చారు. ఈ సినిమా టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ ఈ సినిమా యాంథమ్ సాంగ్ ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లో కృష్ణుడు వ్యవసాయం చేస్తున్నట్లుగా చూపించిన విధానం మరింత ఆసక్తిని రేకిస్తుంది .ప్రకాశ్ చెరుకూరి అందించిన మ్యూజిక్ సాంగ్‌కు ప్రాణం పోసింది. బాబా సెహగల్ వాయిస్ యూత్‌ను వెంటనే అట్రాక్ట్ చేసే ఎనర్జీతో పాటకు మాస్ అప్పీల్ తీసుకొచ్చింది.అర్వింద్ మండెం రాసిన లిరిక్స్ పవర్ ఫుల్ గా వున్నాయి. వ్యవసాయం ప్రాముఖ్యతను మట్టి వాసనతో పాటు ఆధునిక టెక్నాలజీ టచ్ కలిపి పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేయడంలో ఆయన లిరిక్స్ కీలక పాత్ర పోషించాయి. ఈ పాట యూత్‌తో పాటు ప్రతి వర్గం ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా నిలిచింది.త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది.

## దురంధర్‌ను మించిన బోర్డర్-2




**ఫిలింనగర్ ఆర్గాన్ న్యూస్ (జనవరి 24) :** దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది. అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ చిత్రాల జాబితాలో రెండో స్థానం, అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమా లిస్ట్‌లో నాలుగులో స్థానంలో నిలిచింది. తొలిరోజు కలెక్షన్ల హవాని బట్టి ఈ 'ధురంధర్' రికార్డును 'బోర్డర్ 2' అధిగమించే అవకాశాలున్నాయని సినీ వర్గాల టాక్.



## తాత వయసున్న వారు అసభ్యంగా ప్రవర్తించారు - మౌనీరాయ్ పోస్టు

కర్నాల్ (హరియాణా)లోని ఓ కార్యక్రమంలో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంటూ బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వేడుకలో కొందరు ఫొటోల పేరుతో తనపై వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "కర్నాల్‌లో జరిగిన ఈవెంట్‌లో తాత వయసున్న ఇద్దరు అతిథులు నాతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆ సమయంలో వారిపై అసహ్యం కలిగింది. వేదికపైకి వెళుతుండగా ఆ ఇద్దరు, వారి కుటుంబ సభ్యులు (పురుషులు) ఫొటోల పేరుతో నా నడుముపై చేతులు వేశారు. వెంటనే 'సర్ దయచేసి మీ చేతులు తీయండి' అని విజ్ఞప్తి చేశా. అయినా అతడి ప్రవర్తన మారలేదు. స్టేజ్‌పై ఉండగా ఇద్దరు అంకుల్స్ అసభ్యకర రీతిలో సైగలు చేస్తూ ఇబ్బంది పెట్టారు. లో యాంగిల్‌లో వీడియోలు తీశారు. దీంతో ప్రదర్శనను అనుకున్న సమయానికన్నా ముందే ముగించేయాల్సి వచ్చింది. ఇంత జరిగినా వారి కుటుంబ సభ్యులుగానీ ఈవెంట్ ఆర్గనైజర్లుగానీ ఆపే ప్రయత్నం చేయలేదు. నాలాంటి వారికే ఇలా జరిగితే కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారి అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. అక్కడ నాకు అవమానంగా అనిపించింది. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా" "మేం నిజాయతీగా పనిచేస్తూ సంపాదించుకునే కళాకారులం. మరొకరి సెలబ్రేషన్స్‌లోనూ భాగం అవుతుంటాం. అయితే, మేం వారి అతిథులమైనా.. వారు మాత్రం మమ్మల్ని ఇలా వేధించడం ఎంతవరకు సమంజసం" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'నాగిని' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'మేడిన్ చైనా', 'బ్రహ్మాస్త్ర', 'ది భూత్నీ' తదితర చిత్రాల్లో నటించారు. 'రన్', 'కేజీయఫ్ 1' (కన్నడ), 'వేదా' లాంటి సినిమాల్లో ప్రత్యేక గీతాలతో విశేష క్రేజ్ పొందారు. చిరంజీవి హీరోగా వశిష్ఠ తెరకెక్కిస్తున్న 'విశ్వంభర'లోని స్పెషల్ సాంగ్‌లో మౌనీనే సందడి చేయనున్నారు.

Edited,Printed, Published and Owned by DHANDYALA RAVI KUMAR, Printed at Gayathri Printers - ID : PRESS/2025/125/00007278, Address : Plot no: 69 to 75, 4th Line, IDA, Khanapuram, Khammam - 507002.Telangana. EDITOR: DHANDYALA RAVI KUMAR. RNI NO: APTEL/2008/26868. Ph: 9848156178, mail: organ.today@gmail.com , website : www.organnews.in